పేజీలు: 7 నయాపైసలు ANDHRA JANATHA

HYDERABAD Rege No: H 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, సోమవారం 26-10-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 121

సరి కొత్త రకాలలోను, డిజైన్లలోను, రంగులలోను,
కాశ్మీర్ సిల్కు — ఔరంగాబాద్ సిల్కు
చీరలు
భారీ ఎత్తున ఇప్పుడే వచ్చినవి
మీకు కావలసిన వాటిని వెంటనే తీసుకోండి
అక్బర్ బ్రదర్స్
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ : 5218
(Khan & Sons)

హైద్రాబాద్‌లో 60 సంవత్సరాల నుంచి
ప్రఖ్యాతిగాంచిన షోరూమ్
హార్డి అండ్ కో
124, మహాత్మా గాంధీ రోడ్, సికింద్రాబాద్, ఫోన్ నెం: 7116.
60 సంవత్సరాల నుంచి మీ సేవ చేస్తున్న మా సుప్రసిద్ధ కంటి వైద్యులచే మీ దృష్టిని పరీక్ష చేయించుకొనండి. అమెరికా గ్లాసులలో తయారైన కండ్ల జోడును ధరించండి. డాక్టర్ల సలహాలు జాగ్రత్తగా పరిశీలించ బడును. సమంజసమైన ధరలు.
(Khan & Sons)

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఒరిస్సా సుముఖత

ఆంధ్ర ప్రభుత్వ పథకాన్ని సమగ్రంగా పరిశీలించగలమని శ్రీభంజ్‌దేవ్ ప్రకటన

హైద్రాబాద్, అక్టోబర్ 25

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆంధ్ర ప్రభుత్వం రూపొందించిన పథకం నేడే తన కందినదని, ఉభయ రాష్ట్రాలకు లాభం చేకూర్చగల ఈ పథకం ఒక అంగీకారానికి రావటానికి ఎటువంటి ఇబ్బందిగాని ఉండదనీ ఒరిస్సా పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ ఎస్. ఎన్. ఎస్: భంజ్‌దేవ్ నేడు ఇక్కడ వెల్లడించారు.

"వంశధార నీటిని మళ్ళించి సుమారు 30 వేల ఎకరాలను సాగులోనికి తీసుకొని రావడం ఈపథకం లక్ష్యం. ఒరిస్సాలో 10,12 వేల ఎకరాల భూమి, ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన భూమి దీనివల్ల సాగులోనికి రాగలదు. ఉభయ రాష్ట్రాలకు లాభించే ఇటువంటి పథకాల విషయంలో ఒడంబడికకు రావడానికి అడ్డంకు లేమీ ఉండవు" అని కూడా ఆయన అన్నారు.

ఉభయ రాష్ట్రాలకూ లాభించే విద్యుత్, ఇరిగేషన్ పథకాలను అమలు చేయడంలో ఆంధ్రతో సహకరించడానికి తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని కూడా ఆయన అన్నారు.

శ్రీ భంజ్‌దేవ్ గత బుధవారం మాచ్‌ఖండ్ కంట్రోల్ బోర్డు సమావేశంలో పాల్గొన్న తరువాత ఆంధ్ర పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ నరసింగరావుతో కలసి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని ప్రాజక్టు లన్నిటిని సందర్శించారు. ధవళేశ్వరం ఆనకట్ట కృష్ణా బారేజీ, నాగార్జున సాగరం ప్రాంతాలను ఈయన చూశారు.

జాలాపుట్ ఆనకట్ట

మాచ్‌ఖండ్ ప్రాజక్టు కంట్రోల్ బోర్డు సమావేశంలో జాలాపుట్ ఆనకట్టను ఎత్తుచేసే విషయం కూడా చర్చకు వచ్చిందనీ, కాని ఈ సమస్యలో అనేక సాంకేతిక విషయాలు ఇమిడి ఉన్నందున ఏ నిర్ణయం జరగలేదనీ ఆయన అన్నారు. ఈ ఆనకట్టను ఎత్తుచేయడం వల్ల ఉభయ రాష్ట్రాలకు లాభిస్తుందని తాను భావిస్తున్నట్లు గూడా శ్రీ భంజ్‌దేవ్ వెల్లడించారు.

ఇటువంటి ప్రణాళికలనూ, పథకాలనూ అమలు జరిపే ముందు ఆ ప్రణాళికలవల్ల దేశం మొత్తమంతటికీ వీలయినంత ఎక్కువ లాభం కలిగేటట్లు చూడడం ప్రధానమని ఆయన అన్నారు.

శ్రీ భంజ్‌దేవ్ నేటి రాత్రి ఇక్కడ నుంచి బయలుదేరి కటక్ తిరిగి వెళ్లారు.

హైద్రాబాద్, అక్టోబర్ 25

ట్రూప్ బజారులోని ఒక కాఫీహోటలుకు హైద్రాబాద్ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రోషనాన్ ఆలీఖాన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఇంగ్లీషు భాషను బహిష్కరించటం తగదు

యువరాజ్ కరణ్‌సింగ్ అభిప్రాయం

శ్రీనగర్, అక్టోబర్ 25

ఇంగ్లీషు భాషను పూర్తిగా బహిష్కరిస్తే అది విచార సాధనే కాగలదని కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్‌సింగ్ అన్నారు

నిన్న సాయంత్రం ఇక్కడ అంతర కళాశాల విద్యార్థుల వక్తృత్వ పోటీలో ఆయన పై విధంగా అన్నారు.

భారత దేశంలో అనేక భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నప్పటికీ, అందరికీ ఇంగ్లీషులో ప్రవేశం ఉన్నదనీ, ఇంగ్లీషు వల్ల ఉపయోగం ఉండటం వల్లనే దానికి రాజ్యాంగ రక్షణ లభించినదనీ ఆయన అన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ యువజనోత్సవాలు

హైద్రాబాద్, అక్టోబర్ 26

ఉస్మానియా యూనివర్శిటీ యువజనోత్సవాలు గాంధీ భవనం లోని శ్రీ ప్రకాశం ఆడిటోరియంలో 27, 28, 29 తేదీలలో జరుగుతాయి. శాసన పరిషత్తు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు సాయంత్రం 5గంటలకు ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఆఖరి రోజు సమావేశానికి న్యాయమూర్తి శ్రీ యం. శేషాచలపతి గారు అధ్యక్షత వహించి, బహుమతులు పంచియిస్తారు.

చైనా దురాక్రమణ చర్యలు

అమెరికా ఖండన

సియోల్, అక్టోబర్ 24

భారత దేశపు సరిహద్దులలో చైనా అనువరిస్తున్న దురాక్రమణ విధానాన్ని అమెరికా ప్రభుత్వం నిరసిస్తున్నదని అమెరికా స్టేట్స్ శాఖ ఉప మంత్రి డగ్లస్ డిల్లాన్ నేడిక్కడ వ్యాఖ్యానించారు. లడక్ ప్రాంతంలో జరిగిన సంఘర్షణ విషయంలో విలేఖరు లడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇటువంటి సంఘటనలను భారత దేశం తగురీతిగా ఎదుర్కొనగలదని తాము విశ్వసిస్తున్నట్లుఆయన వెల్లడించారు.

నగరంలో చైనీస్ వ్యాపారానికి దెబ్బ

లడక్ సంఘటనల ప్రభావం

హైద్రాబాద్, అక్టోబర్ 25

లడక్ ప్రాంతంలో చైనా సైన్యాలు కొత్తగా దాడి జరిపి, 17 మంది భారతీయ గస్తీ దళం వారి మరణ వార్త జంటనగరాల ప్రజలలో చైనీయులపట్ల అసహ్యా భావం ఏర్పడింది. దీని ఫలితంగా జంటనగరాలలోని చైనీయ సంస్థల వ్యాపారి గిరాకీ కొంతగా ముడగించినట్లు తెలుస్తున్నది.

చైనా రక్తదాహం

లడక్ సంఘటనపై శ్రీ జి. ఎమ్. సాదిక్ విమర్శ

శ్రీనగర్, అక్టోబర్ 25

రక్తపుటేరులు ప్రవహింప జేయాలనే చైనా సైనికులు కోరుతున్నట్లుందని కాశ్మీర్ డెమోక్రటిక్ జాతీయ మహా సభ అధ్యక్షులు శ్రీ జి. యం. సాదిక్ లడక్ ప్రాంతంలో చైనా సేనల దాడిని గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఇలా బాహాటంగా రెచ్చగొడుతూ, హింసా కాండకు చైనీయులు పూనుకున్నప్పటికీన్నీ మనం రెచ్చిపోరాదనీ, ప్రశాంతంగా, స్నేహ పూర్వక సంభాషణల ద్వారా సమస్యల పరిష్కరించుకొనే ఉత్తమ విధానంలో ఇండియా దృఢ విశ్వాసం అణు మాత్రం కూడా సడలదనీ వారన్నారు.

మన సరిహద్దుల భద్రతా సంరక్షణలలో దేశం అంతా ప్రధాని నెహ్రూ వెనుక నిలబడి, సరిహద్దుల సంరక్షణ దీక్షా సంకల్పాన్ని ప్రకటించాలని శ్రీ సాదిక్ అన్నారు.

ఇరాక్ ప్రధానిపై తిరిగి హత్యాయత్నం

హాస్పటల్ చుట్టూ సైనిక కాపలా

కైరో, అక్టోబర్ 25

ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీమ్ కాశిమ్‌ను హత్య చేయటానికి తిరిగి మూడవసారి ప్రయత్నం జరగటాన్ని పురస్కరించుకొని బాగ్దాద్‌లో ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్న హాస్పటల్ లోని రోగులందర్నీ నేడు ఖాళీ చేయించినట్టు కైరో అధికార పత్రిక అల్ అహ్రామ్ నేడు ఒక వార్త ప్రకటించినది.

హాస్పటల్ చుట్టూరా వెయ్యి మంది సైనికులు కాపలా కాస్తున్నారట.

ప్రధాని పై మూడవ సారి హత్యా ప్రయత్నాన్ని పురస్కరించుకొని-ఇహరాన్ నుంచి వచ్చిన వార్తల ప్రకారం-ఈ చర్యలు గైకొన బడినట్టు భావించబడుతున్నదని ఆ పత్రిక వ్రాసినది.

హాస్పిటల్ కిటికీ గుండా ఎవరో చేతి బాంబు లోపలికి విసిరారట.

అయితే ప్రధానికి దెబ్బ లేమీ తగలలేదు.ఆయనసిమరో గదిలోకిమార్చారు. బాంబు విసరబడిన గదిలో మట్టుకు అది ప్రేలి అనేక మంది రోగులకు గాయాలు తగిలాయి. (ప్రధాని కాశిమ్ కారులో వెళుతుండగా ఒక వ్యక్తి రివాల్వర్ కాల్పుటం వల్ల గాయాలు తగిలి 15 రోజుల క్రిందట ఆయన హాస్పటల్‌లో జేరారు. తిరిగి అక్టోబర్ 16 వ తేదీన ఆయనను హత్యచేయటానికి మరో కుట్ర జరిగినట్టు బాగ్దాద్ పత్రికలు వార్తలు ప్రచురించాయి. రెండు కుట్రలకీ సంబంధం ఏదైనా ఉన్నదేమో అని. ఆ విషయం పై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నది.)

కాశిమ్ పరిస్థితి బాగానే ఉన్నట్టు ఇరాక్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్నటి దినం ఒక ప్రకటనలో తెలియ జేశారు. అయితే హాస్పటల్ నుంచి ఆయన ఎప్పుడు విడుదలయేదీ తెలియదు.

లంబాడీ దోపిడి ముఠా

మెదక్ జిల్లాలో 17 మంది అరెస్టు

హైద్రాబాద్, అక్టోబర్ 25

ములుగు తాలూకా పోలీసులు లంబాడీ దోపిడి ముఠాకు చెందిన 17 మందిని గత వారం అరెస్టు చేశారు రెండు వారాల క్రితం భూమయ్యగారి ఇంట్లో బొరబడి 16 వేల రూపాయల ఆస్తి దోపిడీ చేశారు. పోలీసులు యీ సందర్భంలో దర్యాప్తులు జరిపి, గంగాలపల్లి, బిజిలీపూర్, ఛాంది, శివన్నపేట, జనగరాయ్ గ్రామాలలో మొత్తం 17 మంది లంబాడీలను అరెస్టు చేసి, కొన్ని లైసెన్సు లేని తుపాకులను, చోరీ ఆస్తిని స్వాధీనపరచుకున్నారు.

పశ్చిమ సరిహద్దు వివాదాల పరిష్కారానికి కూడా కృషి

మేజర్ జనరల్ ఉస్మాన్ ఖాన్ ఆశాభావం

కలకత్తా, అక్టోబర్ 25

భారత - పాకిస్తాన్ తూర్పు సరిహద్దు వివాదాలు సంతృప్తి కరంగా పరిష్కార మైనందున, ఉభయ దేశాల మధ్య ఉన్న పశ్చిమ సరిహద్దు వివాదాల పరిష్కారానికి కూడా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తూర్పు పాకిస్తాన్ సైనిక పరిపాలనా వ్యవహర్త మేజర్ జనరల్ ఉస్మాన్ ఖాన్ నేడిక్కడ ప్రకటించారు.

ఢిల్లీలో ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య జరిగిన తుది సమాలోచనలలో పాల్గొని ఢాకా వెడుతూ ఈయన ఇక్కడకు వచ్చారు.

పశ్చిమ సరిహద్దు వివాదాల పరిష్కారానికి కూడా త్వరలో చర్చలు ప్రారంభం కాగలవని తాను ఆశిస్తున్నట్లు కూడా ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్, అస్సామ్ సరిహద్దుల వివాద పరిష్కారంలో అస్సామ్ ముఖ్య మంత్రి శ్రీ చాలిహా చూపిన సహకార భావానికి, అవగాహన శక్తికి ఆయన జోహార్లర్పించారు.

ఇండియా-చైనా సరిహద్దు సంఘటనలను ప్రస్తావించి ఈ సంఘటనలను తేలికగా చూడరాదనిఆయనఅన్నారు ఇవి కేవలం కవ్వింపు చర్యలో లేక భారీ ఎత్తున ఘర్షణ పడడానికి నాందీ చర్యలో స్పష్టంగా చెప్పలేమని ఆయన అన్నారు. ఈ దేశంలో ఈ సంఘటనల సమగ్ర రూపాన్ని ఊహించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు.

విభేదాలు లేవట

సంబూద్రిపాద్ ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 25

ఇటీవల లడక్ ప్రాంతంలో జరిగిన సంఘటనలు చాలా దురదృష్ట కరమనీ కేరళ మాజీ ముఖ్య మంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నేడు ఇక్కడ అన్నారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదం విషయంలో వివరాల ఈలోకి పోవటానికి ఆయన విముఖత ప్రకటించారు.

కొన్ని పత్రికలు ప్రకటించినట్టు కమ్యూనిస్టు పార్టీలో సరిహద్దు సంఘటనలపై విభేదాలు రాలేదని ఆయన అన్నారు.

భారత, చైనా ప్రధానులు త్వరలో సమావేశమై విభేదాలను పరిష్కరించుకోగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు.

అయూబ్‌ఖాన్‌కు కరాచీలో వీడ్కోలు

కొత్త రాజధానికి సపరివారంగా ప్రయాణం

కరాచీ, అక్టోబర్ 24

పాకిస్తాన్ అధ్యక్షులు జనరల్ అయూబ్‌ఖాన్ కుటుంబ, పరివార సమేతంగా నేడు ప్రత్యేక రైలులో పాకిస్తాన్ నూతన రాజధాని నగరం రావల్పిండికి బయలు దేరి వెళ్ళారు. పలువురు పుగ్రముఖులు, అధికారులు, సైనిక శాఖ వారు స్టేషన్ వద్ద అధ్యక్షునకు, ఆయన సపరివారానికి వీడ్కోలిచ్చారు. అక్టోబర్ 27 నుంచి పాకిస్తాన్ ప్రభుత్వ కార్యాలయాలు రావల్పిండి లో ప్రారంభమౌతాయి. కరాచీ నుంచి వెళ్తున్నా, అడపాదడపా కరాచీ వస్తూనేవుంటాననీ, అన్ని పట్టణాలతోపాటు కరాచీ పట్టణాభివృద్ధికి కూడా వీలైనంతవరకు తోడ్పడగలమనీ జనరల్ అయూబ్ స్టేషన్ వద్ద జేరినవారి నుద్దేశించి ప్రసంగించారు.

డాలర్ వస్తువులపై విదేశాలలో నిషేధం

అమెరికా విదేశాంగ శాఖ విమర్శ

వాషింగ్టన్, అక్టోబర్ 25

ఎగుమతి, దిగుమతుల మధ్య గల తేడాలనుసరిచేసు కోవాలన్నవాదంతో కొన్ని దేశాలు అమెరికన్ సరకుల దిగుమతుల పై విధించిన నిషేధాలను అమెరికన్ స్టేట్సు శాఖ, అంతర్జాతీయ ద్రవ్యనిధి తీవ్రంగా విమర్శించాయి. అమెరికన్ వస్తువుల దిగుమతులను తగ్గించ డానికి కొన్ని దేశాలు చూపుతున్న కారణాలలో న్యాయం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు బ్రిటన్, జపాన్, పశ్చిమ యూరప్ దేశాల పరిస్థితిలో తగినంత అభివృద్ధి కనిపిస్తున్నదనీ, అందు వల్ల వాటికి దిగుమతులపై నిషేధం విధించే రక్షణ చర్యలు అవసరం లేదనీ ఈ వర్గాలు భావిస్తున్నాయి. టోక్యోలో గాట్ సమావేశం జరగ డానికి కొద్ది గంటల ముందుగా స్టేట్సు శాఖ ఈ విమర్శ చేయడం గమనార్హమనీ,ప్రపంచ వాణిజ్యంలో నూటికి 80 వంతులు వాణిజ్యం జరిపే దేశాలు గాట్ సభకు హాజరవుతున్నాయనీ, అమెరికా విమర్శనల పై ఈ సభలో చర్చ జరిగ వచ్చినీ భావించబడుతున్నది.

భాక్రా పవర్ హౌస్ నుంచి పూర్తిగా నీరు తోడివేత

నంగల్, అక్టోబర్ 25

ఆగస్టు 21 వ తేదీన ప్రమాదం సంభవించి నీళ్ళలో మునిగిపోయిన భాక్రా ఆనకట్ట ఎడమవైపు పవర్ హౌస్‌లో నుంచి నీళ్ళు తోడివేసే కార్యక్రమం నేటి మధ్యాహ్నానికి పూర్తి అయినట్టు ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీ ఎమ్ ఆర్. ఛోప్రా నేడు ఇక్కడ వెల్లడించారు.

పవర్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని ఇక ఎటువంటి అడ్డంకు లేకుండా వెంటనే ప్రారంభించ వచ్చు. పవర్ హౌస్‌ను నిర్జలం చేయటానికి చాలా శక్తివంతమైన నిమిషానికి 30 వేల గ్యాలన్ల నీటిని తోడగల పంపులు ఉపయోగించబడ్డాయి.

అలహాబాద్ మున్సిపల్ ఎన్నికలలో అఘాయిత్యం

అలహాబాద్, అక్టోబర్ 25

అలహాబాద్ పురపాలక సంఘం ఎన్నికలలో ఒక గుంపు నేడు కత్రావార్డు పోలింగు కేంద్రంపై దాడి చేసి, బ్యాలట్ పెట్టెలను ప్రద్దలు కొట్టడం జరిగింది. ఈ ఠాడీ మూక తరువాత పోటీ చేస్తున్న ఒక అభ్యర్థి శిబిరంలోకి పోయినట్లు తెలుస్తున్నది.

ఈవార్డులో 7గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. పోలింగ్ ప్రారంభమైన రెండు గంటలకు ఈ సంఘటన జరిగిందనీ, స్త్రీల పోలింగ్ విభాగంలో మూడు బ్యాలట్ పెట్టెలు ప్రద్దలు కొట్టబడ్డాయనీ తెలుస్తున్నది. వెంటనే పోలింగ్ ఆపుచేయబడింది. ఆ ప్రాంతంలో శాంతి భద్రతలను స్థాపించడానికి అదనపు పోలీసు బలగం రప్పించబడింది.

ఇరాన్ రాజు వివాహం

ఒక విద్యార్థినితో

టెహ్రాన్, అక్టోబర్ 25

21 సంవత్సరాల ఇరాన్ వాస్తుశాస్త్ర విద్యార్థిని ఫారాదెబాను వివాహం చేసుకోడానికి పర్వ్యాపా నిశ్చయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

స్థానిక పత్రికలు వెల్లడించిన సమాచారాన్ని బట్టి పా వివాహం, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇరాన్ సందర్శించి వెళ్ళిన 5 వారాలకు జరుగుతుందని తెలుస్తున్నది. టెహ్రాన్‌లోని పా స్వంత భవనంలో ఈ వివాహం జరుగుతుందని ఇచ్చటి పత్రికలు వెల్లడించాయి.

కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

అజయఘోష్ నాయకత్వానికి తీవ్ర వ్యతిరేకత

("ఆంధ్రజనత" విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

లడక్ ప్రాంతంలో చైనా సైనికులు జరిపిన కాల్పుల విషయంలో క్రమ శిక్షణకు పేరు పొందిన కమ్యూనిస్టు పార్టీలో విస్పష్టమైన చీలికలు, తీవ్ర సంఘర్షణలు కన్పిస్తున్నాయి. పార్టీ సభ్యులలో దేశప్రయోజనాలకు విరుద్ధంగా చైనా భక్తిని కావాడడానికి అజయఘోష్, రణదివే చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

చైనా భారతదేశం పట్ల ఎంతో సుహృద్భావం ఉందన్న అభిప్రాయాన్ని దేశంలో కలిగించడానికి పెకింగ్, మాస్కో యాత్రలు పూర్తి చేసుకుని వచ్చాక అజయ ఘోష్ చేసిన కృషి పార్టీ సభ్యులలో విశ్వాసాన్ని కలిగించలేక పోయింది.

చైనా భక్తి కంటే దేశభక్తి ప్రధానమని భావిస్తున్న డాంగే, నంబూద్రిపాద్ వర్గానికి ప్రాబల్యం ఎక్కువైంది. చైనా సదుద్దేశాలను ప్రచారం చేయడానికి శ్రీ ఘోష్ చేసిన ప్రయత్నాలు విఫలం కావటంతో పార్టీలోని మితవాదుల ప్రాబల్యం అధికమై రణదివే వాదం నీళ్ళుకారి పోయింది.

పార్టీ అధికార తీర్మానాన్ని శ్రీ డాంగే అడుగడుగునా ప్రతిఘటిస్తున్నారు. పార్టీ అధిష్ఠాన నాయకత్వంలో వచ్చిన భేదాభిప్రాయాలు పార్టీ సభ్యులలో అలజడి కలిగించాయి. డాంగే వైఖరి సముచితమైనదా, ఘోష్ వైఖరి సముచితమైనదా అన్న విషయంలో పార్టీ సభ్యత్వంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది.

రణదివే వైఖరిని అధిక రాష్ట్రాల సభ్యులు ఆమోదించడం లేదనీ, డాంగే విధానం పైనే వారు మొగ్గుతున్నారనీ తెలుస్తున్నది. ప్రస్తుతం పార్టీ నాయకత్వంలో ఛాయా మాత్రంగా సూచితమైన మార్పులు వచ్చే వేలలో జరిగే పార్టీ సమావేశంలో తీవ్రరూపం దాల్చవచ్చని తెలుస్తున్నది.

చైనా వైఖరిని సక్రమ మార్గంలో పెట్టడానికి ప్రయత్నాలు ఏమీ ఫలించవని శ్రీ డాంగే మొదటి నుంచీ అభిప్రాయ పడ్డారని తెలుస్తున్నది. చైనా స్వాతంత్ర్య వార్షికోత్సవాలలో పాల్గొనడానికి వెళ్ళిన రాయబార వర్గంతో రావలసిందని డాంగేకు కూడా ఆహ్వానం వచ్చిందనీ, అయినా ఆ యాత్ర వల్ల ఎటువంటి ఫలితం కలగదన్న ఉద్దేశంతో డాంగే ఈ ప్రతినిధి వర్గంలో చేరడానికి నిరాకరించినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టు పార్టీకి విదేశ భక్తి ఉగ్గుపాలతో వచ్చిన విద్య. దేశ ప్రయోజనాలను,హానికరమైన విధానాలను ధైర్యంగా ప్రకటించి, అవే అభివృద్ధికర విధానాలని చిత్రించగలగడం వీరికి అలవాటు కనుక ఈ మార్పుల విషయం తీవ్రంగా పరిగణించాలని అనుభవజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

కేరళ ఎన్నికలు

త్వరలో కేరళలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తాముకూడా దేశ భక్తులమేనని చెప్పుకుందుకు ఈఅంతఃకలహాలాటకాన్ని కమ్యూనిస్టు పార్టీప్రదర్శిస్తున్నదని కొందరు భావిస్తున్నారు కార్మిక వర్గాలలో పలుకుబడి గల శ్రీ డాంగే, కేరళలో అంతోఇంతో సానుభూతిని సంపాదించుకున్న శ్రీ నంబూద్రిపాద్ ఇద్దరూ పార్టీ తీర్మానాలను వ్యతిరేకిస్తున్నట్లు అభిప్రాయాలుప్రసారమవుతున్నాయి.

ఈ కొత్త రూపంలో ఈ నాయకులిద్దరూ కేరళ ప్రజల ముందు సాహసాత్కరించి ఎన్నికలలో పాల్గొనే సమయంలో ప్రజల సానుభూతిని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారని భావించేవారు కూడా లేకపోలేదు. ఇందులో ఎంత నిజమో ప్రస్తుతం చెప్పడానికి ఆధారం లేక పోయినా ఈ విభేదాల ప్రదర్శన కేవలం ప్రజలను వంచించడానికి పార్టీ ఆడుతున్న నాటకమని ఎక్కువ మంది విశ్వసిస్తున్నారు.

రుమేనియాలో క్రుశ్చేవ్ పర్యటన

తిరిగి మాస్కో జేరుకున్నట్టు వార్త

వియన్నా, అక్టోబర్ 25

రుమేనియాలో కొన్నాళ్ళు విశ్రాంతి అనంతరం సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు బుఖారెస్టు నుంచి విమానంలో మాస్కో తైలేరి వెళ్ళినట్టు బుఖారెస్టు రేడియో నేటి ఉదయం వెల్లడించినది క్రుశ్చేవ్ రుమేనియా వచ్చినట్టు ప్రపంచానికి తెలియటం ఇదే తొలివార్త. రుమేనియాలో ఆయన చాలా రోజులు విశ్రాంతి తీసుకున్నట్టు, ముఖ్యమైన స్థలాలన్నిటిని చూసినట్టు బుఖారెస్టు రేడియో నేడు తైలపెట్టినది. అయితే క్రుశ్చేవ్ రుమేనియా ఎప్పుడు వచ్చినదీ, ఏయే స్థలాలను దర్శించినదీ బుఖారెస్టు రేడియో వెల్లడించలేదు.

సోవియట్ వార్తా సంస్థ టాస్ నేడు ఈ విషయం పై ఒక ప్రకటనలో శ్రీ క్రుశ్చేవ్ మాస్కో జేరుకున్నారనీ, రుమేనియా కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం పై అక్టోబర్ 19 వ తేదీ నుంచి నేటి వరకు ఆయన అక్కడ పర్యటించారనీ వెల్లడించినది.

జంటనగరాలలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాలు

హైద్రాబాద్, అక్టోబర్ 25

పొట్టి శ్రీరాములు స్మారక సమితి వారితో కలిసి సమిష్టిగా ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు జరపడానికి యువజన సంక్షేమ సంఘం వారు తీర్మానించారు. ఈ ఉత్సవాలు నవంబర్ 1వ తేదీన రాంకోటీలోని సరోజనీదేవీ హాల్ లో జరుగుతాయి

ఉత్సవాల కమిటీకి హైద్రాబాద్ మేయర్ శ్రీ రోషన్ ఆలీఖాన్‌ను అధ్యక్షులుగా, శ్రీయుతులు సత్యనారాయణగుప్త (సికింద్రాబాద్ మేయర్,) కొత్తూరు సీతయ్యగుప్త, ఆర్.వి. రామారావుగారలను ఉపాధ్యక్షులుగ, శ్రీ బి. కృష్ణం రాజు, కె. యం. ఖాన్ గారలు కార్యదర్శులుగ ఎన్నుకున్నారు.

దీపావళి శుభ సందర్భంగా తగ్గింపు ధరలలో
మంచి వస్త్రాలను ఎన్నుకొనండి
(1) ఉలెన్, సిల్కు చీరలు, హౌజరీల మీద 20% తగ్గింపు.
(2) కొద్ది మాత్రమే కల వివిధ రంగుల చీరలు, బుష్‌షర్ట్సు, షర్ట్సు మొదలగు వాటిపై 40% తగ్గింపు.
(3) 25 రూపాయలమీద కొన్నవారికి ఉచిత బహుమతులు ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశమును విడువకండి.
ఇటువంటి సదవకాశము మరల లభించదు.
బుల్‌చంద్ అండ్ కో
సిల్కు ప్యాలెస్, ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్.
ఫోన్ నెం: 4233.
(Khan & Sons)

లడక్ సంఘటనలు

చైనా నుంచి భారత ప్రభుత్వానికి మరో లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

అక్టోబర్ 20వ తేదీన తమ భూభాగంలోకి ప్రవేశించిన ముగ్గురు భారత సైనికులను తాము అరెస్టు చేసినట్లు లడక్ సంఘటనల విషయంలో చైనా భారత ప్రభుత్వానికి నేడు పంపిన లేఖలో వివరించింది.

21 వ తేదీన జరిగిన సంఘర్షణలో ఏడుగురు భారతీయులను అరెస్టు చేశామనీ, ఆతరువాత 9 మంది సైనికుల శవాలు తాము కనుగొన్నామనీ ఈ తాజా లేఖలో చైనా ప్రభుత్వం వివరించింది.

భారత ప్రభుత్వానికి వచ్చిన సమాచారం ప్రకారం 20 వ తేదీన జరిగి తెలియకుండా పోయిన వారిలో ఇద్దరు సైనికులు, ఒక పోర్టర్ ఉన్నారు.

ఇండియన్‌ల నిర్బంధం

సౌత్ ఎండ్ ఎడ్జెస్, అక్టోబర్ 24

కాలెస్ నుంచి ఇక్కడకు విమానంలో వచ్చిన ఎనిమిది మంది ఇండియన్లను పాస్‌పోర్టులు సక్రమంగా లేకారణంగా వలస అధికారులు బంధించారు.

రాత్రిపూట పట్టుకున్న ఇండియన్లను సౌత్ ఎండ్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు.

వారిపై ఆరోపణలేవీ జరగవనీ భావించబడుతున్నది. పట్టుబడిన ఇండియన్లు చేనేత మిల్లు కార్మికులని పాస్‌పోర్టులలో ఉన్నది.

కమ్యూనిస్టుపార్టీ నుంచి రాజీనామా

వరంగల్, అక్టోబర్ 24

వరంగల్ జిల్లాలోని పరకాల గ్రామవాస్తవ్యులు, శ్రీ నరసింహారెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీ నుంచి నేడు రాజీనామా ఇచ్చారు.

శ్రీ రెడ్డిగారు వరంగల్ జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు. చాలా కాలం తాలూకా కమిటీ కార్యదర్శిగా కూడా పనిచేశారు. పార్టీ అనుసరిస్తున్న ప్రస్తుత విధానాల వల్ల వ్యతిరేకత వలనే వీరి రాజీనామాకు కారణం.

డెహ్రాడూన్, అక్టోబర్ 25

మానె, సహజ వాయువు విషయాలకు సంబంధించిన కమిషన్ కార్యక్రమాన్ని చూడటానికిగాను కేంద్ర మంత్రులు కొందరు నేడు ఇక్కడికి వచ్చారు.

తాజావార్తలు

రోమ్, అక్టోబర్ 25

తొలి హత్యా ప్రయత్నంలో తగిలిన గాయాల నుంచి ఇరాక్ ప్రధాని కాశిమ్ పూర్తిగా కోలుకున్నట్టు ఇక్కడి ఇరాక్ రాయబార కార్యాలయం నేడు ప్రకటించినది.

దేశంలో చెరకు ధర పెంపుదల

ప్రభుత్వ ప్రకటన: ఫ్యాక్టరీలకు అదనపు ఉత్పత్తిపై రిబేటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

1959-60 చెరకు అమ్మకాల కాలంలో చెరకు ధరలను పెంచుతూ ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. పంచదార అధికోత్పత్తికై ఫ్యాక్టరీలు అదనంగా ఉత్పత్తి చేసిన పంచదారపై మామూలుగా విధించబడే సుంకంలో కొంతరిబేటు ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఫ్యాక్టరీ వద్ద డెలివరీ చేసే చెరకు ధరను 1-44 రూపాయల నుంచి 1-62 వరకు ప్రభుత్వం పెంచింది. గుర్తించబడిన నిర్ణయ కేంద్రాల వద్ద అమ్మజూపే చెరకు ధరను 1-31 నుంచి 1-50 రూపాయలకు పెంచింది.

ఫ్యాక్టరీలు అదనంగా ఉత్పత్తి చేసే పంచదారపై ఎక్సైజు మూల సుంకంలో సగం భాగం రిబేటుగా ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో దామాషాను ఉత్పత్తి అయిన సరుకుకు మించి జరిగిన ఉత్పత్తి ఆధారంగా ఈ సుంకం రిబేటు నిర్ణయింపబడుతుంది. గత సంవత్సరంలోనే ఉత్పత్తి ప్రారంభించిన ఫ్యాక్టరీలు, అనివార్య కార్యక్రమాల వల్ల గత రెండు సంవత్సరాలలో కాని, ఒక సంవత్సరంలో కాని ఉత్పత్తి చేయలేకపోయిన ఫ్యాక్టరీల విషయంలో తగు పరిశీలనలు జరిపిన తరువాత దామాషా ఉత్పత్తి నిర్ణయింపబడుతుంది. చెరకు ఉత్పత్తిదారులకు, పంచదార ఫ్యాక్టరీలకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ చర్యలు తీసుకోబడ్డాయి.

చెరకు ధర పెంచినందువల్ల ఫ్యాక్టరీ వద్ద అమ్మజూపే పంచదార ధరలను కూడా ప్రభుత్వం పెంచింది. ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో ఫ్యాక్టరీల వద్ద పంచదార ధర మణుగు 36 నుంచి 37 వంకు పెంచింది. పంజాబ్‌లో ప్రస్తుతం అమలులో నున్న 36-50 బదులు 38-50 రూపాయలుగా నిశ్చయించింది. ఈ మార్పు చేయబడిన ధరలన్నీ ఈ నెల 25 నుంచి అమలు చేయబడతాయి.

పాకిస్తాన్ సివిల్ సర్వీస్ ఉద్యోగికి పదేండ్ల జైలు శిక్ష

కరాచీ, అక్టోబర్ 24

ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మీద ప్రజలలో అసంతృప్తి కలిగించే ఉద్దేశంతో కరపత్రాలను ముద్రించి, పంచి పెట్టిన నేరానికి పాకిస్తాన్ మాజీ సివిల్ సర్వీసు ఉద్యోగి అఫ్జల్ అహమద్‌ఖాన్‌కు సైనిక న్యాయస్థానం 10 సంవత్సరాల ఖైదు శిక్ష విధించింది. ఈయన వ్యవసాయ పన్నుల కమిషనర్‌గా ఉండేవాడు. మరో ఇద్దరికి కూడా సైనిక న్యాయస్థానం పదేపదేండ్ల శిక్షలనే విధించింది.

ఈ శిక్ష విధింపబడిన వారిలో కరాచీలోని మాజీ అవామీలీగ్ పార్టీ అధ్యక్షుడు అఖ్తార్ అలీఖాన్ కూడా ఉన్నారు. సుహ్రావర్దీ పాకిస్తాన్ ప్రధానిగా ఉన్నప్పుడు అఫ్జల్ అహమద్ ఆయనకు అంతరంగిక కార్యదర్శిగా పని చేశాడు.



రాజస్థాన్‌లోని ఒక సమాజ వికాస అభివృద్ధి బ్లాకులోని గ్రామ పంచాయతీ సభ్యులు సమావేశం జరుపుకున్న దృశ్యం

20 సంవత్సరాలలో కుష్ఠు వ్యాధి నిర్మూలన

శ్రీ కర్మార్కర్ ఆశాభావం

హైద్రాబాద్, అక్టోబర్ 24

ప్రజా సహకారంతో సమన్వయ కృషి జరిపితే వచ్చే 15, 20 సంవత్సరాలలో కుష్ఠు వ్యాధిని దేశంలో పూర్తిగా నిర్మూలించ వచ్చని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కర్మార్కర్ నేడిక్కడ అన్నారు.

ఇచ్చటకు 10 మైళ్ళ దూరంలో ఉన్న కుష్ఠు రోగుల శరణాలయం ప్రథమ వార్షిక సమావేశానికి శ్రీ కర్మార్కర్ అధ్యక్షత వహించారు.

కుష్ఠు వ్యాధి దేశం అంతా వ్యాపించియున్న ఒక దురదృష్టమని, దీనిని దేశీయ స్థాయిలో నిర్మూలించడానికి కృషి జరపాలని ఆయన అన్నారు. ఈ శరణాలయాన్ని ఉత్సాహవంతులైన కొందరు సంఘ సేవకులు విరాళాలు సేకరించి స్థాపించారు. ప్రస్తుతం ఈ శరణాలయంలో 64 మంది చికిత్స పొందుతున్నారు. ఈ శరణాలయంలోని రోగులకు నేత పని, చాపలల్లడం మొదలైన వృత్తులు బోధించడానికి ఏర్పాట్లున్నాయి.

శ్రీ కర్మార్కర్ మాట్లాడుతూ, క్షయ, కుష్ఠు, సుఖ వ్యాధులు దేశం అంతటా ఉన్నాయనీ, వీనిని నిర్మూలించడానికి యావద్భారత స్థాయిలో కృషి చేయాలని అన్నారు. ఈ కృషికి సేవా తత్పరత, శ్రద్ధ అవసరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో తగిన కృషి చేస్తున్నాయనీ ఆయన అన్నారు.

సాధారణంగా కుష్ఠు రోగులను అసహ్యంగానూ, నీచంగానూ చూడడం జరుగుతుందనీ, సంఘ బహిష్కృతులవలె వారు ఉంటారనీ అటువంటి వారికి సేవ చేసేటప్పుడు ఎంతో ఉదార మనస్తత్వాన్ని ప్రదర్శించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

రోగం ప్రారంభదశలో తగు చికిత్స చేయడానికీ, రోగులకు ఇంటివద్దనే చికిత్సచేయడానికీ తగు ఏర్పాట్లను చేయాలని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో అనధికార సంస్థలు ఎంతో కృషి చేయడానికి అవకాశం ఉందనీ ఆయన అన్నారు.

ఈశరణాలయాభివృద్ధికి కృషిచేస్తున్న గౌరవ కార్యదర్శిని శ్రీమతి కుముదినీ దేవిని ఆయన అభినందించారు.

శ్రీ కర్మార్కర్‌కు ఈ శరణాలయపు నిర్వాహక వర్గపు అధ్యక్షుడు అయిన శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతం చెప్పారు.

గత సంవత్సరంలో జరిగిన కృషిని శ్రీమతి కుముదినీదేవి సమీక్షించారు.

ఈ సందర్భంలో రుషీకేశం నుంచి స్వామి శివానంద పంపిన సందేశాన్ని శ్రీమతి స్నేహలతా భోపాల్ చదివారు.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

లాంగ్జూ ప్రాంతాన్ని చైనీస్ ఖాళీ చేయలేదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

లాంగ్జూ ప్రాంతాన్ని చైనీస్ ఖాళీ చేయలేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

లాంగ్జూ ప్రాంతంలో భారతీయ సైనికులు నిర్మించిన కాపలా కేంద్రాన్ని ధ్వంసంచేసి చైనీస్ అక్కడి నుంచి వెళ్ళి పోయినట్టు లోగడ ప్రకటించబడినది.

అయితే కాపలా కేంద్రం వద్ద ఇండియన్లు నిర్మించుకొన్న కట్టుబడులను మట్టుకు చైనీస్ ధ్వంసం చేసిన మాట నిజమే.

పెకింగ్ రేడియో వార్తను పురస్కరించుకుని లాంగ్జూను ఖాళీ చేసినట్టు వదంతులు ప్రచారమైనాయి.

చైనీస్ సైనికులు లాంగ్జూ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్ళిన పక్షంలో చిన్న చిన్న సరిహద్దు తగాదాల పరిష్కారానికి కృషి చేయగలమని లోగడ శ్రీ నెహ్రూ ప్రకటించిన విషయం గమనార్హం.

నేఫా ప్రాంతం నుంచి వచ్చిన తాజా వార్తల ప్రకారం లాంగ్జూ నుంచి చైనీస్ ఖాళీచేసి పోలేదని తెలుస్తున్నది

లడక్ సంఘటన దురదృష్టకరం

గోపాలన్ వ్యాఖ్య

త్రిచూర్, అక్టోబర్ 24

లడక్ ప్రాంతం లో గత బుధవారం నాడు జరిగిన సంఘటనల వంటివి ఇంకా జరిగితే చైనా ప్రభుత్వం భారత ప్రజానీకపు స్నేహ సద్భావాలను కోల్పోవటం జరుగు తుందని లోక్ సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

"ఇరు పక్షాల లోను రెచ్చగొట్టడం ఎంత జరిగినా ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరం, ఇది విభ్రాంతిని కలిగించే విషయం. భారత ప్రజలకు చైనా వైఖరి అసహ్యాన్ని కలుగ చేస్తున్నది "అన్నారు శ్రీ గోపాలన్.

ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు పునరావృత్తం అయితే భారతీయ ప్రజల స్నేహ సద్భావాలను చైనా కోల్పోవడం తథ్యమని ఆయన వివరించారు.

చైనాకు, సోవియట్‌కు వ్యతిరేకమైన శక్తులు విజృంభించాయనీ, చైనా భారత దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపించడానికి ఇటువంటి సంఘటనలను ఆ శక్తులు వినియోగించు కుంటాయని ఆయన అన్నారు. చైనా అధికారులు ఈ విషయంలో తక్షణమే సంప్రదింపులను జరిపి ఇటువంటి సంఘటనలను పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు.

లడక్ ప్రాంతంలో చైనా అఘాయిత్యం

కైరో వర్గాల ఆందోళన

కైరో, అక్టోబర్ 24

గత బుధవారం నాడు లడక్ ప్రాంతంలో చైనా సైన్యం జరిపిన కాల్పులలో 17 మంది భారత సైనికులు మరణించారన్న వార్త పట్ల ఇచ్చటఅధికార వర్గాలవారు తీవ్రాందోళనను వ్యక్తం చేశారు.

పత్రికలు ఈ వార్తను ప్రముఖంగా ప్రకటించాయి కాని సంపాదకీయ వ్యాఖ్యలను చేయలేదు. ఒత్తిడి విధానాల ద్వారా భారత దేశాన్ని లొంగదీసుకోవాలనిచైనా ప్రయత్నిస్తున్నదనడానికి ఈ సరిహద్దు సంఘటనలు తార్కాణంగా ఉన్నాయని అధ్యక్షుడు నాజర్, ఇతర అధికారులు భావిస్తున్నట్లు అధికార వర్గాల వారు "రాయిటర్" విలేఖరితో అన్నారు.

పెకింగ్‌లో చైనా స్వాతంత్ర్య వార్షికోత్సవాలలో సీరియస్ కమ్యూనిస్టు నాయకుడు అరబ్ రిపబ్లిక్‌ను విమర్శిస్తూ ప్రసంగించడానికి చైనా అధికారులు అనుమతించడం ఈ అధికారులకు చికాకు కలిగించింది. ఈ సరిహద్దు సంఘటనల వార్తలను కూడా ఈ సంఘటనలతో పోలించి చూస్తే, చైనా అంతరంగిక కల్లోలాన్ని కప్పిపుచ్చు కొనడానికి ఇటువంటి తీవ్రతర చర్యలకు పూనుకుంటున్నట్లు తాము అభిప్రాయపడు తున్నామని వారన్నారు.

బాండుంగ్ సమావేశంలో సహజీవన సూత్రాన్ని బలపరుస్తూ చైనా వెల్లడించిన అభిప్రాయాలు బూటకమైనవని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయని వీరు వ్యాఖ్యానించారు.

భిన్న వర్గాల మధ్య సమైక్యత అవసరం

ఇందిరా గాంధీ ఉద్బోధ

రాంచీ, అక్టోబర్ 24

దేశంలో సుఖ, సంపదలు వర్ధిల్లటానికిగాను సమైక్య కృషి జరపాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఇక్కడ ఉద్బోధించారు.

"దేశంలో భిన్న భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. భిన్న మతాల వారు ఉన్నారు. అంతా సమైక్యమైతేనే మనకు బలం ఉంటుంది. చీలిపోతే ఓటమి తప్పదు" అని ఆమె అన్నారు.

ఇక్కడొక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఆమె పై విధంగా అన్నారు.

దేశంలో అధికాహారోత్పత్తిని సాధించటానికి సహకార సేద్యం ఏకైక మార్గమని ఆమె అన్నారు.

ఆదివాసుల అభివృద్ధికి ఇతోధిక కృషి జరగాలనీ, సాధ్యమైనంతగా వారికి సౌకర్యాలు కల్పించాలనీ ఆమె ఉద్బోధించారు.

పరారైన ఖైదీ తిరిగి కోర్టులో హాజరు

నిజామాబాద్, అక్టోబర్ 24

నిజామాబాద్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ, గత ఆగస్టు 1 వ తేదీన జైలు నుంచి తప్పించుకొని పరారీలో వున్న ఫెజుద్దీన్ అనే ఖైదీ నేడు ఈ నెల 18 వ తేదీన తనంతటతానే జిల్లా సెషన్సు జడ్జి ఎదుట హాజరయ్యాడు.

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది సమ్మె నిర్ణయం

హైద్రాబాద్, అక్టోబర్ 24

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది సోమవారంనాడు ఒక్కరోజు నిరసన సమ్మె చేయటానికి నిశ్చయించారు. ఈ నిర్ణయం ప్రకారం జంటనగరాలలో 800 మంది బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది సోమవారం పనిలోకి వెళ్ళరు.

సిబ్బందికి అధికారుల మధ్యఉత్పన్నమైన వివాదాంశాలను ట్రిబ్యూనల్‌కు పంపక పోవటం వల్ల నిరసనగా యీ ఏకదిన సమ్మెచేస్తున్నారు ఆరుమాసాల కొకసారి జీతాలు యివ్వాలనీ నాల్గవ తరగతి కేంద్రాల పద్ధతి తీసివేసి వాటిని మూడవ తరగతి కేంద్రాలుగా మార్చాలనీ కోరుతున్నారు

బ్యాంక్ అధికారులు వివాదాంశాలను ట్రిబ్యూనల్‌కు పంపకపోతే 28,29 తేదీలలో కూడా సమ్మె చేయడానికి నిశ్చయించుకున్నారు.

ఆంధ్ర-మైసూర్ సరిహద్దులో గస్తీ ఏర్పాట్లు

హైద్రాబాద్, అక్టోబర్ 24

ఆంధ్ర-మైసూర్ సరిహద్దులలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, ఇతర నేరాలను అరికట్టే విషయమై ఉభయ రాష్ట్రాల ఉన్నత పోలీసు అధికారుల సమావేశం గుల్బర్గాలో జరుగుతున్నది. ఈ సమావేశంలో ఉభయ సరిహద్దు జిల్లాల పోలీస్ సూపరింటెండెంట్లు, సి.ఐ.డి, అధికారులు పాల్గొంటున్నారు. హైద్రాబాద్ రేంజి డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ సి. రంగస్వామి అయ్యంగార్, మైసూర్ తరఫున శ్రీ హుల్లికర్ (డి. ఐ. జి.)లు ఆయా ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు.

వరంగల్ ఆయుర్వేద కళాశాల

వరంగల్, అక్టోబర్ 24

వరంగల్‌లోని శ్రీ అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలకు సంబంధించిన ఆసుపత్రిలో పడకల సంఖ్య 50 కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ కళాశాల పాలక వర్గంవారు గత వారం తీర్మానించారు.

ఆయుర్వేద విద్యాబోధనకు యీ ఆసుపత్రి అభివృద్ధి అవసరమని కమిటీ వారు అభిప్రాయ పడ్డారు.

సబ్ ఇన్‌స్పెక్టర్‌పై మాన భంగం నేరారోపణ

ఉద్యోగి ప్రత్యారోపణ

హైద్రాబాద్, అక్టోబర్ 24

మల్లిఖార్జునరావు అనే సిటీపోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌పై మల్లేపల్లి లో వుంటున్న జగమ్మ అనే ఆమె మానభంగం నేరం ఆరోపిస్తూ, ఉన్నతపోలీసు అధికారులకు పెట్టుకున్న దరఖాస్తుపై పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

ఇదిట్లా వుండగా, మల్లిఖార్జునరావు కొందరు మల్లేపల్లి వ్యక్తులపై వేరొక ఫిర్యాదు చేశారు. సైకిలు రిక్షాలో ఆ దారిన పోతుండగా విజయ సింగు మోహన్‌సింగు, బాలయ్య ప్రభృతులు తనమీదపడి, కొట్టి, మొదట్లో ఒక సైకిలు షాపులో నిర్బంధించి పెట్టారనీ, ఆ తర్వాత ఒక యింట్లోకి మార్చి ఇక్కడ నిర్బంధంలో వుంచారనీ ఆయన ఫిర్యాదు చేశాడు.

ఈ సమాచారం తెలిసి, పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ కాంతారెడ్డి పోలీసు బలగంతో వెళ్ళి ఆయన్ను నిర్బంధం నుంచి విడిపించారట.

ఈ రెండు కథలిలా వుండగా జగమ్మ యింట్లో సబ్ ఇన్‌స్పెక్టర్ దూరటం పసిగట్టిన కొందరు ఆ యింటికి బయట గొళ్లెములు పెట్టేశారనీ, ఏదో విధంగా తప్పించుకొని బయట పడ్డ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై జనం చెయ్యిచేసుకున్నారనీ అక్కడి ప్రజలు చెబుతున్నారు. ఫిర్యాదుల విషయంలో పోలీసు విచారణ జరుగు తున్నది.

స్వస్తిక్ ఫ్యాక్టరీ లాకౌట్

హైద్రాబాద్, అక్టోబర్ 24

స్వస్తిక్ దారపు ఉండ గొట్టాల ఫ్యాక్టరీ యజమానులు లాకౌట్ ప్రకటించారు. కార్మికులు మందగొడిగా పని చేస్తున్న కారణాన యీ లాకౌట్ చేయవలసివచ్చిందట. లోగా మేనెలలో ఒకసారిలాకౌట్ ప్రకటించగా, కార్మిక వర్గాల దర్యాప్తుల వల్ల తెలుస్తోంది. మొదట్లో స్టేట్ లేబరింగ్ కార్పొరేషన్ వారిని యీ విషయమై కోరి, యీ సంవత్సరం మొదటి భాగంలోనే భారత దేశానికి వచ్చిన జపాన్ ప్రతినిధి వర్గం యీ విషయమై కొంత వరకు సంభాషణలు కూడా జరిపింది. ఈ సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలలో ఎగుమతి చేయనున్న 5 లక్షల టన్నుల మేలు రకం రాతనీ బొగ్గు కాక, యింకా అదనంగా ఎగుమతికి యిక్కడ లభిస్తుందేమోనని ఆ ప్రతినిధి వర్గం ప్రయత్నించింది.

ప్రయోగాత్మకంగా నిన్న 4500 టన్నుల బొగ్గు నావలకెత్తారు. రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు 8 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, గత ఆగస్టు అంత్యానికి 8.14 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తయిందనీ, అయినా మన దేశ అవసరాలకు బొగ్గు తగినంతగా వుందనీ అంచనా వేసి, ఈ ఎగుమతి జరిపారు.

ఇండియా నుంచి జపాన్‌కు అదనపు బొగ్గు ఎగుమతి

అవకాశాల పరిశీలనకు ప్రతినిధి వర్గం కృషి

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

ఇండియాలో రాతుసి బొగ్గు కొనుగోలు చేసే విషయమై జపాన్ ఆలోచిస్తున్నట్లు ఆదేశ వ్యాపార, పారిశ్రామిక వర్గాల దర్యాప్తుల వల్ల తెలుస్తోంది. మొదట్లో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారిని యీ విషయమై కోరి, యీ సంవత్సరం మొదటి భాగంలోనే భారత దేశానికి వచ్చిన జపాన్ ప్రతినిధి వర్గం యీ విషయమై కొంత వరకు సంభాషణలు కూడా జరిపింది. ఈ సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలలో ఎగుమతి చేయనున్న 5 లక్షల టన్నుల మేలు రకం రాతనీ బొగ్గు కాక, యింకా అదనంగా ఎగుమతికి యిక్కడ లభిస్తుందేమోనని ఆ ప్రతినిధి వర్గం ప్రయత్నించింది.

ప్రయోగాత్మకంగా నిన్న 4500 టన్నుల బొగ్గు నావలకెత్తారు. రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు 8 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, గత ఆగస్టు అంత్యానికి 8.14 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తయిందనీ, అయినా మన దేశ అవసరాలకు బొగ్గు తగినంతగా వుందనీ అంచనా వేసి, ఈ ఎగుమతి జరిపారు.

బాంబు బెదిరింపు

బారాబంకి, అక్టోబర్ 26

స్వర్గీయ రఫీ అహ్మాద్ కిద్వాయ్ స్మారక నిధోత్సవం ఆయన స్వగ్రామమైన మసౌలిలో జరిగినది.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజా రాజ్యం-2

రచన

జి. సింహాద్రి, ఐ. ఏ. యస్.

ఆంధ్రప్రదేశ్ స్థానిక స్వపరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్

అధికార వికేంద్రీకరణ, స్థానిక స్వపరిపాలన విషయాలలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టంతో ఆంధ్రప్రదేశ్ నూతన శకాన్ని ప్రారంభించింది. పంచాయతీ సమితులకు సంబంధించిన చట్ట నిబంధనలు, విధులను నిన్నటి పత్రికలో సింహాద్రి వివరించారు. ఈ రెండో భాగంలో జిల్లా పరిషత్తుల నిర్మాణం, వాటి విధులకు సంబంధించిన చట్టం భాగాన్ని వివరించారు.

ప్రభుత్వము నోటిఫికేషన్ ద్వారా నిర్ణీత తేదీ నుండి జిల్లాకొక జిల్లా పరిషత్తునేర్పాటు చేస్తుంది.

జిల్లా పరిషత్తులో ఈ క్రిందివారు సభ్యులుగా ఉంటారు:

(1) జిల్లాలోని అన్ని పంచాయతీ సమితుల అధ్యక్షులు, (2) జిల్లా కలెక్టర్, (3) జిల్లా నుండి ఎన్నుకోబడిన శాసన సభ్యులు (యం.ఎల్.ఏ.లు), (4) ప్రభుత్వము నిర్దేశించిన శాసన మండలి సభ్యులు (యం.ఎల్.సి. లు), (5) జిల్లాలో భాగముగా నున్న నియోజక వర్గాల నుండి ఎన్నుకోబడిన లోక్‌సభ సభ్యులు, (నియోజక వర్గం ఒకటి కంటే ఎక్కువ జిల్లాలలో ఉన్నట్లయితే అట్టి లోక్‌సభా సభ్యులు తమకిష్టమైన ఏదో ఒక జిల్లా పరిషత్తు సభ్యత్వమును మాత్రమే పొందెదరు). (6) ప్రభుత్వము నిర్దేశించిన రాజ్య సభాసభ్యులు, (7) పంచాయతీ సమితి లేని బ్లాకులలో ఆంధ్ర ప్రాంతములో నైతే బ్లాకులోని పంచాయతుల అధ్యక్షుల చేత ఎన్నుకొనబడిన సభ్యులు, తెలంగాణా ప్రాంతములోనైతే బ్లాక్‌లోని పంచాయతుల సర్పంచులచేత, పట్టణ కమిటీల అధ్యక్షులచేత ఎన్నుకొనబడిన సభ్యులు, (8) పైన చెప్పిన సభ్యులందరు కలిసి జిల్లాకలెక్టర్ అధ్యక్షత క్రింద సమావేశమై ఎన్నుకొనే-ఇద్దరు స్త్రీలు, ఒక నిమ్న జాతి ప్రతినిధి, ఒక కొండజాతుల ప్రతినిధి (కొండజాతుల ప్రజలు తగినంత మంది ఆ జిల్లాలో లేనప్పుడు, కొండజాతుల ప్రతినిధి స్థానే మరొక నిమ్న జాతి ప్రతినిధి.)

అధ్యక్ష, ఉపాధ్యక్షులు

ప్రతి జిల్లా పరిషత్తుకు ఒక అధ్యక్షుడు, ఒక ఉపాధ్యక్షుడు ఉంటారు: జిల్లాకలెక్టర్ మినహా ఇతర సభ్యుల నెవరినైనా ఈపదవులకు నెన్నుకొనవలెను. పంచాయతీ సమితి అధ్యక్షుడు జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు పంచాయతీ సమితిలో అధ్యక్షుడుగా ఉండడు; సభ్యత్వము మాత్రముంటుంది. ఒక వ్యక్తి ఒకటికంటే ఎక్కువ జిల్లా పరిషత్తులకు అధ్యక్షుడుగా ఉండరాదు. అధ్యక్ష, ఉపాధ్యక్షుల పదవీకాలం మూడేండ్లు ప్రత్యేక పరిస్థితులలో, పదవీ కాలమును ప్రభుత్వం ఆరు నెలల పాటు పొడిగించ వచ్చు.

కార్యదర్శి

ప్రభుత్వము ప్రతిజిల్లా పరిషత్తునకు ఒక కార్యదర్శిని నియమిస్తుంది. కార్యదర్శి, జిల్లా పరిషత్తు సమావేశాలకు, దాని స్థాయీ సంఘాల సమావేశములకు హాజరై, చర్చల లో పాల్గొనవచ్చును. తీర్మానాలు ప్రతిపాదించడానికి గాని, ఓటుచేయడానికిగాని అతనికి అధికారంలేదు. పరిషత్తుకు కార్యదర్శి ప్రధాన కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు.

సభ్యత్వ కాలపరిమితి

పంచాయతీ సమితుల అధ్యక్షులు, యం. యల్. ఏలు, యం.యల్.సిలు లోక్‌సభా సభ్యులు, రాజ్య సభ సభ్యులు, వారా హోదాలలో నున్నంత వరకు పంచాయతీ సమితి లేని బ్లాకుల నుండి ఎన్నికైనవారు ఆ బ్లాకులలో పంచాయతీ సమితులేర్పడే వరకు సభ్యులుగా ఉంటారు.

స్థాయీ సంఘాలు

జిల్లా పరిషత్తుకు కూడా పంచాయతీ సమితికి వలెనే ఐదు స్థాయీ సంఘాలుంటాయి. ఆ ఐదింటి కార్యక్రమాలు:

1) ప్రణాళికా రచన, సామాజిక ఆర్థికాభివృద్ధి, రహదారులు.

2) ఆహారము, వ్యవసాయము, సహకారము, పశు పోషణ, అడవులు, నీటి వనరులు, విద్యుచ్ఛక్తి.

3) పరిశ్రమలు, కుటీర, గ్రామ, లఘు పరిశ్రమలు.

4) విద్య, వైద్యము, ప్రజారోగ్యము, సాంఘిక సంక్షేమము.

5) పన్నులు, ఆర్థిక వ్యవహారాలు.

ప్రభుత్వానుమతితో ఇతర విషయాల కొరకు అదనంగా స్థాయీ సంఘాల నేర్పరచుకో వచ్చును.

ప్రతి స్థాయీ సంఘంలోనూ తొమ్మిదుగురు సభ్యులుంటారు. నాల్గవ స్థాయీ సంఘంలో మాత్రం పది మంది సభ్యులుంటారు. అన్ని స్థాయీ సంఘాలలోను జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ సభ్యులుగ ఉంటారు తక్కిన వారిని సభ్యులు నుండి ఎన్నుకోవాలి. అయితే, మొదటి సంఘములో -మిగిలిన ఏడుగురిలో- ఆంధ్ర ప్రాంతములోనైతే జిల్లా యందలి మునిసిపాలిటీల చైర్మెన్‌ల నుండి, తెలంగాణా ప్రాంతములోనైతే జిల్లా యందలి సిటీ మునిసిపాలిటీల అధ్యక్షుల నుండి ఒకరిని పరిషత్సభ్యులు కానివారి నుండి ఎన్నుకోవాలి. రెండవ సంఘంలోను, మూడవ సంఘంలోను ఆయా విషయాలలో నిపుణులైన వారిని ఒకరిని పరిషత్సభ్యులు కానివారి నుండి ఎన్నుకోవాలి. నాల్గవ సంఘంలో ఒక స్త్రీని, ఒక నిమ్న జాతి ప్రతినిధిని సభ్యులు కానివారి నుండి ఎన్నుకోవాలి. తక్కిన ఏ స్థాయీ సంఘములోనైనా మిగిలిన ఏడుగురిలో ఒకరిని ఆయా విషయములలో నిపుణులైన వారిని పరిషత్తు ఎన్నుకోవచ్చును. ప్రతి స్థాయీ సంఘానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడుగా ఉంటాడు. అన్ని స్థాయీ సంఘాల సభ్యత్వాలకు అవసరమైనంత మంది సభ్యులు పరిషత్తులో లేనప్పుడే ఒక సభ్యుడు రెండు స్థాయీ సంఘాలలో సభ్యుడుగ ఉండవచ్చు. ఉత్తర్వు ద్వారా ప్రభుత్వము నిర్దేశించే ఏ జిల్లా అధికారికైనను, జిల్లా పరిషత్తు సమావేశాలలోను, దాని స్థాయీ సంఘాల సమావేశాలలోను మాట్లాడటానికి, పాల్గొనటానికి అధికారము వుంటుంది కాని ఆయనకు ఓటుచేసే అధికారము ఉండదు.

అధికారాలు, విధులు

జిల్లాలోని పంచాయతీ సమితుల బడ్జెటులను పరిశీలించి, ఆమోదించుట. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు జిల్లాకు కేటాయించిన డబ్బును పంచాయతీ సమితులకు, సమితులులేని బ్లాకులకు ఇచ్చుట, బ్లాకుల వారీగా తయారు చేయబడిన ప్రణాళికను సమన్వయం చేసి, జిల్లా మొత్తమునకొక ప్రణాళికలను తయారుచేయడం పంచాయతీ సమితుల కార్యక్రమాలను పర్యవేక్షణ చేయడం, ఈ చట్టము ద్వారా సంక్రమించే జిల్లా బోర్డు అధికారాలను, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వమిచ్చే అధికారాలను నిర్వర్తించడం, జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలనుగురించి ప్రజాసౌకర్యాలను గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం, పంచాయతులకు, పంచాయతీ సమితులకు కార్యక్రమాల కేటాయింపునుగురించి, ఈ రెండిటి మధ్య, ఆయా పంచాయతుల మధ్య కార్యక్రమాల సమన్వయమును గురించి ప్రభుత్వానికి సలహా నివ్వడం, ప్రభుత్వ శాసనాలను, ఉత్తర్వులను అమలు జరుపుటను గురించి ప్రభుత్వము ప్రత్యేకంగా జిల్లా పరిషత్తుల అభిప్రాయ మడిగినప్పుడు సలహాలివ్వడం, అవసరమైన లెక్కలను సేకరించడం, స్థానిక సంస్థల, కార్యకలాపాలకు సంబంధించిన లెక్కలను, వివరాలను సేకరించడం. ప్రత్యేక ప్రయోజనాలకు ద్దేశింపబడిన ట్రస్టు (నిధు)లను స్వీకరించి నిర్వహించడం, సెకండరీ-వృత్తి-పారిశ్రామిక పాఠశాలలను నెలకొల్పి పోషించడం, ఈ చట్టములో నిర్దేశింపబడిన ఆశయములను నెరవేర్చుటకు ప్రభుత్వాను మతితోరుణాలు సేకరించడం-ఇవి జిల్లా పరిషత్తు అధికారాలు, విధులు.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల, సభ్యుల హక్కులు

పరిషత్తు తీర్మానాలను, స్థాయీ సంఘాల తీర్మానాలను అమలు పరచే విషయంలో కార్యదర్శిపై అధ్యక్షునకు పరిపాలనాధికారము ఉంటుంది. అధ్యక్షుడు జిల్లా పరిషత్తును సమావేశపరచి, అధ్యక్షత వహిస్తాడు. అధ్యక్షుడిచ్చిన అధికారములను ఉపాధ్యక్షుడు నిర్వర్తిస్తాడు. జిల్లా పరిషత్తు కార్యనిర్వహణలో లోపము కల్పించినప్పుడు, పరిషత్తు ఆస్తి దుర్వినియోగ అవుతున్నప్పుడు ఏ ప్రాంతపు అవసరములైన గుర్తింపజేయవలసినప్పుడు సభ్యులు, ఆయా విషయములను అధ్యక్షుని దృష్టికి గాని, కార్యదర్శిదృష్టికిగాని తేవచ్చును.

ప్రభుత్వోద్యోగులు మినహా తక్కిన సభ్యులకు, సమావేశములకు హాజరైనందుకు అలవెన్సు లిస్తారు. అధ్యక్షుడు జిల్లాలో పర్యటన చేయడానికి అలవెన్సు లిస్తారు.

ఆదాయవ్యయాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే మొత్తములు, కుటీర, గ్రామ, లఘు పరిశ్రమలు మొదలగు వానికి అఖిల భారత సంఘాలు, సంస్థలు ఇచ్చే గ్రాంటులు, లాండ్ సెస్సుల నుండి, లోకల్ సెస్సుల నుండి ప్రభుత్వపు పన్నుల నుండి ఇచ్చే వాటా

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

ప్రధాని నెహ్రూ నిశిత విమర్శ

మీరట్, అక్టోబర్ 24

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో నీచమైన వివాదాలు ఉద్భవిస్తున్నాయని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ నిశితంగా విమర్శించారు.

కొందరు కాంగ్రెస్ వాదులు లాభప్రయోజనాలకు కూడా తలపడుతున్నారని ఆయన అన్నారు.

ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయనపై విమర్శ చేసారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలలో మీరు జోక్యం చేసుకోరా అని ఒక కార్యకర్త ప్రశ్నించాడు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ఎప్పుడో ఒక రోజు నేను జోక్యం చేసుకోవచ్చునే అను కొంటాను. ఒక విషయం మట్టుకు గట్టిగా చెప్పగలను. నేను జోక్యం చేసుకొంటే గట్టి పరిష్కారం తథ్యం.

నాగపూర్ తీర్మానాలను వ్యతిరేకించే వారు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కారని ఆయన అన్నారు.

భారత దళితజాతి మహాసభ సమావేశాలు

మద్రాసు, అక్టోబర్ 24

భారత దళిత జాతుల మహాసభ 16 వ వార్షిక సమావేశం నవంబర్ 1,2 తేదీలలో మధురలో జరుగుతుంది. కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉప మంత్రి శ్రీ వి. యస్. మూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

మీకు కావలసిన అన్ని రకాల ఆకర్షణీయమైన ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మాకు వ్రాయండి.
Ajanta Art Calendar Mfg.. Co., P. B. 255, 17-Godown St., Madras-1.

త్వ సంయుక్తవారం!
గురుదత్ వారి సినిమాస్కోప్ చిత్రం
కాగజ్ కెఫూల్
అశోక్ - హైదరాబాద్.
ఆటల సమయాలు: 6-30, 9-30

నేడే చూడండి!
అనుపమ్ చిత్రా వారి
తలాఖ్
మనోహర్
సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30.
-ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్-
(Trupix)

వీలైనంత త్వరలో కేరళ ఎన్నికలు

శ్రీ దాతార్ ప్రకటన

త్రివేంద్రం, అక్టోబర్ 24

కేరళ లో వీలైనంత త్వరలో ఎన్నికలను జరిపించ టానికి కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు కేంద్ర చేశీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వి. ఎన్. దాతార్ నేడు ఇక్కడ అన్నారు.

రాజ భవన్ లో విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ దాతార్ పై విషయాన్ని తెలియ జేసారు. తనకు అందిన సమాచారాన్ని బట్టి పరిస్థితి కుదుట పడుతున్నదనే విశ్వాసం కలిగినదని ఆయన అన్నారు.

ఎట్టి పరిస్థితులలో నైనా శాంతి భద్రతలు కాపాడ బడగలవనీ, ఎన్నికలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించ టానికి గవర్నర్, ఆయన సలహాదారు కృషి చేస్తున్నారనీ శ్రీ దాతార్ అన్నారు.

పోలీసు కాల్పులపై విచారణ జరిపే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఇంతకు మించి తాను చెప్ప గలిగిన దేమీ లేదనీ ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల పురోగతి కూడా సంతృప్తి కరమని ఆయన అన్నారు.

సిక్కిమ్‌లో ఎన్నికల విధానం

రాజకీయ పక్షాల తీర్మానం

కాలింపాంగ్, అక్టోబర్ 24

వయోజన ఓటింగ్ హక్కుకు అవకాశం ఉండే సమిష్టి నియోజక వర్గం ఎన్నికల పద్ధతిని అమలు జరపాలని సిక్కిమ్‌లోని మూడు రాజకీయపక్షాలు ఉమ్మడి సమావేశంలో నిర్ణయించాయి.

పై ఎన్నికల పద్ధతిని అమలు జరపని పక్షంలో బాధ్యత గల ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడదని సమావేశం అభిప్రాయాన్ని ప్రకటించినది.

సిక్కిమ్ స్టేట్ కాంగ్రెస్, సిక్కిమ్ నేషనల్ పార్టీ, సిక్కిమ్ స్వతంత్రదళం, సిక్కిమ్ పెడ్యూల్డ్ కాస్ట్స్ లీగ్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

శాసన సభలో మెజారిటీ గల రాజకీయ పక్షం ఏర్పాటు చేసే ప్రభుత్వం సలహా ప్రకారం ప్రభుత్వం నడచుకోవాలని నిర్ణయించారు.

శాసన సభలో మహారాజా మరి 24 సభ్యులు ఉంటారు. ఇందులో 22మందికి ఎన్నికల ద్వారా సభ్యత్వం లభిస్తుంది.

మల్యాల బ్లాకు సమితిలో కాంగ్రెస్ విజయం

జగిత్యాల, అక్టోబర్ 21

మల్యాల బ్లాకు సమితికి కో ఆప్షన్ చేసుకోవలసిన ఆరుస్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీ చేసిన ప్రజాస్వామ్యవాది (స్వతంత్ర) అభ్యర్థులంతా ఓడిపోయారు. మొత్తం 30 మంది పంచాయతీ అధ్యక్షులకు 29 మంది యీ ఎన్నిక సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థులు: శ్రీయుతులు కె. లక్ష్మి నరసింహారావు, రఘుపతి రెడ్డి, బోమ్మె లింగయ్య, చిర్రా నరసయ్య, శ్రీమతి చామా సత్యమ్మ, చొప్పదండ్ల కుసుమాబాయి గారలు.

జనగాలపల్లి అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లల మరణం

హైద్రాబాద్, అక్టోబర్ 24

నెల్లూరు జిల్లా జనగాలపల్లిలో ఈ నెల 20 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలు ఒళ్లు కాలి మరణించినట్లు ఇక్కడకు అధికారులకు అందిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఈ అగ్ని ప్రమాదంలో 5 ఇండ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. మరో స్త్రీ పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈమె లైటులో నూనె పోస్తుండగా బర్నరు కిరసనాయిలు డబ్బాపై పడి మంటలు లేచి,ఇళ్ళంటుకున్నాయని తెలుస్తున్నది.

పెరంబూర్‌లో రైలు పెట్టెల నిర్మాణం

విదేశాలలో కంటె చౌక

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

పెరంబూర్ రైల్వే కర్మాగారంలో తయారౌతున్న రైలు పెట్టె ఉత్పత్తి ఖర్చు నిరుటికన్నా మూడో వంతుకు తగ్గింది. ఇపుడు రైలు పెట్టె 81 వేల రూపాయలకే తయారౌతున్నది. విదేశాలలో ఫ్యాక్టరీ వద్దనే రైలు పెట్టె ధర 107 వేలు ఉంది. నిరుడు యిదే ఫ్యాక్టరీలో రైలు పెట్టె ఉత్పత్తి ఖర్చు 213 వేలు అయింది.

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం

శ్రీ ఛటర్జీ హర్షం

పాట్నా, అక్టోబర్ 24

ఇండియా, తూర్పు పాకిస్తాన్‌ల సరిహద్దు ఒడంబడిక అస్సాం రాష్ట్రీయులకు, ముఖ్యంగా కరీంగంజ్, కాచార్ ప్రాంతీయులకు అత్యంత సంతోషదాయకమని హిందూ మహా సభ అధ్యక్షులు శ్రీ యన్. సి. ఛటర్జీ అన్నారు. తుకేర్ గ్రామ్‌ను ఇండియాకు వప్పగించ డానికి పాకిస్తాన్ ఆమోదించినందుకు శ్రీ ఛటర్జీ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

నగర పార్కులలో గ్రంథాలయాలు

హైద్రాబాద్, అక్టోబర్ 24

వచ్చే నవంబర్ 1 వ తేదీన నగరంలోని మునిసిపల్ పార్కులలోని పురపాలక మందిరాలలో ఏడు గ్రంథాలయాలు నెలకొల్పటానికి కార్పొరేషన్ విద్యా విషయక సంఘం వారు నిర్ణయించారు. ఇదిగాక నగరంలోని పన్నెండు గ్రంథాలయాలకు తలొక 50 రూ, నాల్గుగ్రంథాలయాలకు తలొక 75 రూ, ఒక్క గ్రంథాలయానికి 100 రూ. గ్రాంటు యిచ్చారు.

ఆకాశవాణి
మంగళవారం,అక్టోబర్ 27, 959

హైద్రాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 7-15 ఎమ్. బాలమురళీకృష్ణ 8-30 హిందూస్థానీ సంగీత పాఠం.

మ॥ 12-30 ఊహాపథం 8కార్డులతో కూర్చినకథ, సినీగీతి (8కార్డులు)1-00 కె.డి. కటీకర్ 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-30 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ)3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్.

బి

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 2-10 కె. నటరాజన్.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 8-15 శాస్త్రీయ సంగీతము (8కార్డులు).

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-40 భక్తిరంజని: దేవీపూజ 7-15 ఎమ్. బాలమురళీకృష్ణ (స్టూ.8.) 7-45 సంగీత శిక్షణ.

మ॥ 1-30 శాస్త్రీయ సంగీతం (8కార్డులు) 3-30 వీణా: నిలయవిద్వాంసుడు 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 7-30 సంగీత్ సమ్మేళన్ 9-15 కూచిపూడి సంగీత రూపకాల నుండి పాటలు (స్టూ.8.) 9-30 సంగీత్ సమ్మేళన్.

ఉత్తర ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో రోడ్డును నిర్మిస్తున్న దృశ్యం: భారత దేశంలో రోడ్డు రవాణా సౌకర్యాలు దేశ ఆర్థిక పురోభివృద్ధి కృషిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. వచ్చే 20 సంవత్సరాలకు దేశ ఆర్థిక, సాంఘిక అవసరాలను తీర్చడానికి –1961 నుంచి 1981 వరకూ– ఇంజనీర్ల సంఘం అఖిల భారత రోడ్ల అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. భారత దేశంలోని రోడ్ల మొత్తం పొడవు 1961 లో 3.79 లక్షల మైళ్ళు వుండగలవు.

ప్రమాద నివారణ వారం

హైద్రాబాద్, అక్టోబర్ 24

రోడ్డు ప్రమాదాల నివారణ వారాన్ని జంట నగరాలలో పోలీసు అధికారులు నేడు ప్రారంభించారు. ఈ సందర్భంలో ప్రమాద నివారణ మార్గాలు సూచించే కరపత్రాలను పోలీసులు విరివిగా పంచుతున్నారు. వ్యానులలో పోలీసులు ప్రచారం ప్రారంభించారు. అక్టోబర్ 30 వరకు యీ వారోత్సవం జరుగుతుంది.

సహకార పద్ధతిపై వార్తా పత్రికల నిర్వహణ

శ్రీ చతుర్వేది సూచన

పూనా, అక్టోబర్ 24

రాజకీయ, ధనిక వాద వర్గాల ప్రాబల్యం నుండి పత్రికలకు రక్షణ కలగాలంటే సహకార పద్ధతిపై పత్రికలు నెలకొల్పటమే సరియైన మార్గం కాగలదని అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ జె. పి. చతుర్వేది నేడిక్కడ అన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు మేయర్ శ్రీ ఆర్. వి. తెలాంగ్ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ సహకార పద్ధతిన మద్రాస్, అలహాబాద్, జయపూర్‌లలో త్వరలో పత్రికలు ప్రారంభం కానున్నాయని, అవి ఇంగ్లీషు భాషలోనే గాక దేశ భాషలలో కూడా వెలువడ నున్నాయనీ శ్రీ చతుర్వేది వెల్లడించారు.

సహకార పద్ధతిన వార్తా పత్రికలు నిర్వహణ విషయమై ప్రెస్ కమిషన్ నివేదికలో సూచించి, కొన్ని సలహాలు సైతం యిచ్చారనీ, వారి సూచనలు అమలు జరిపే విషయమై ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు యింతవరకు తీసుకోక పోవడం పట్ల శ్రీ చతుర్వేది తమ ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

కేంద్ర మంత్రులతో కాశ్మీర్ ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేటి సాయంకాలం ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చలు జరిపారు.

నేటి ఉదయం కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, హోం శాఖా మంత్రి శ్రీ పంత్, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌గార్లను కూడా కాశ్మీర్ ప్రధాని కలుసుకొని కాశ్మీర్ వ్యవహారాలను గురించి చర్చలు జరిపారు.

శిఖరాగ్ర సమావేశం వాయిదా తగదు

'టాస్' ప్రకటన

లండన్, అక్టోబర్ 24

శిఖరాగ్ర సమావేశాన్ని వాయిదా వేయటం తగదనీ, రష్యా తక్షణం సమావేశంలో పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నదనీ సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నేడు ప్రకటించినది.

పైటర్ ఇగొరోవ్ వ్యాఖ్యను టాస్ ప్రకటించినది.

శిఖరాగ్ర సమావేశాన్ని వచ్చే వసంతానికి వాయిదా వేయాలని ఫ్రాన్స్ చేసిన సూచనపై 'టాస్' పై విధంగా వ్యాఖ్యానించినది.

ఐసెన్‌హోవర్ శిఖరాగ్ర సమావేశం వచ్చే డిసెంబర్‌లో జరగాలని ప్రకటించారు. వసంతానికంటే ఇంకా ముందుగానే సమావేశం జరగాలని బ్రిటన్ కూడా సూచించినది.

శిఖరాగ్ర సమావేశానికి సన్నాహాలు జరగటం అవసరమే అయినప్పటికీ, అనవసరంగా జాప్యం జరగటం తగదని టాస్ వ్యాఖ్యానించినది. ప్రాంక్ పశ్చిమ కూటాల మధ్య సాన్నిహిత్యం కిట్టని కొన్ని దేశాలు ఉన్నాయనే విషయాన్ని విస్మరించరాదని టాస్ ప్రకటించినది.

రేడియో సంగీత సమ్మేళనం ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ నేడిక్కడ రేడియో సంగీత సమ్మేళనం ఆరవ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేశారు. కొద్ది రోజుల క్రితం ఆకాశవాణి నిర్వహించిన సంగీత పోటీలలో నెగ్గిన వారికి అధ్యక్షులు బహుమతులను పంచిపెట్టారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ పూర్వపురోజులలో గాయకులు ఆధ్యాత్మిక లక్ష్యాల సాధనకు ఉత్తమ సాధనంగా సంగీతాన్ని ఆదరించే వారనీ, సంగీతం వినోదానికీ, విజ్ఞానానికీ కూడా ఉపకరించే సాధనమనీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

సాంఘికాభివృద్ధికి కూడా సంగీతాన్ని వినియోగించుకొనవచ్చునీ, అందువల్ల ఆకాశవాణి నిర్వహిస్తున్న సంగీత పోటీల వల్ల సత్ఫలితాలు కలుగుతాయనీ ఆయన వివరించారు.

సమాచార శాఖా మంత్రి శ్రీ కేస్కర్ మాట్లాడుతూ ఈ సంగీత సమ్మేళనాలకు జాతీయ ప్రాధాన్యం సిద్ధించిందనీ, వీని కార్యకలాపాల పట్ల శ్రోతలు అధికశక్తిని చూపుతున్నారనీ అన్నారు. ఆకాశవాణి శాస్త్రీయ సంగీతానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన సంగీత రూపాలను విస్మరిస్తున్నదన్న అభిప్రాయం సరైనది కాదని ఆయన అన్నారు. సంగీతాన్ని పునరుద్ధరించి సర్వతోముఖంగా అది అభివృద్ధి చెందడానికి తాము కృషి చేయగలమని ఆయన అన్నారు. అన్ని రకాల సంగీత రీతులూ శాస్త్రీయ సంగీతం నుంచే పుట్టాయనీ, అందువల్ల అన్ని విధాలకూ మాతృక అయిన శాస్త్రీయ సంగీతానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారనీ ఆయన అన్నారు.

ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ జె.సి. మాథుర్ మాట్లాడుతూ ఆకాశవాణి ప్రసార కాలంలో సుమారు సగం భాగం సంగీత కార్యక్రమాలకే వినియోగించబడుతున్నదనీ, గత సంవత్సరం వివిధ ప్రాంతాలలో 10 వేల మంది గాయకులు పాల్గొన్నారనీ అన్నారు.

ప్రధాని సహాయ నిధికి మీరట్ ప్రజల విరాళం

మీరట్, అక్టోబర్ 24

ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ సహాయనిధికి మీరట్ పౌరుల తరఫున ఐదువేల రూపాయలు విరాళం ఇచ్చారు.

ఈ మొత్తాన్ని పశ్చిమ బెంగాల్ వరద బాధితుల సహాయానికై పంపుతున్నామని శ్రీ నెహ్రూ ప్రకటించే సరికి, సభలో కరతాళధ్వనులు చెలరేగాయి.

చైనా ప్రభుత్వానికి అరబ్ రిపబ్లిక్ లేఖ

కైరో, అక్టోబర్ 24

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ హుస్సేన్ నేడు చైనా రాయబారి చెంగ్ బియాకాంగ్‌ను విదేశాంగ శాఖ కార్యాలయానికి పిలిపించి ఒక లేఖను అందజేసారు.

సిరియా కమ్యూనిస్టు నాయకుడు కాలద్ బాగ్దాష్ పెకింగ్‌లో చేసిన ప్రసంగం విషయమై చైనా పంపిన సమాధానానికి తిరుగు సమాధానంగా పై లేఖ అందజేయ బడినట్టు తెలుస్తున్నది.

అంటు వ్యాధికి 500 పశువుల బలి

రాజకోట, అక్టోబర్ 24

జునాఘడ్ జిల్లాలో పశువులకు సోకిన అంటువ్యాధి ఫలితంగా, రెండు నెలలలో 500 పశువులు చనిపోయాయి. ఈ వ్యాధి 19 గ్రామాలలో సోకింది.

మాంగనీసు ఎగుమతి: నూతన నిబంధనలు

బొంబాయి, అక్టోబర్ 24

1959 సెప్టెంబర్ నుంచి 1960 అక్టోబర్ వరకు మాంగనీసు ఎగుమతి విషయంలో అమలులో ఉండే నిబంధనలను ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ విషయంలో ఎగుమతి దారులు దరఖాస్తులను నవంబర్ 5 లోగా పంపుకోవాలనీ కూడా ప్రభుత్వం ప్రకటించింది.

స్వంతంగా గనులను కలిగియున్న కోటాదార్లకు, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు 1957-1958 ఎగుమతి అయిన పరిమాణాల మేరకు ఎగుమతి లైసెన్సులు ఇవ్వబడతాయి. చిన్న చిన్న ఎగుమతిదారులు సహకార సంఘాల క్రింద ఏర్పడి మొత్తం 25000 టన్నుల మాంగనీసు ఎగుమతికి పూనుకుంటే వారికి ప్రోత్సాహం ఈయబడుతుంది. ఇటువంటి సహకార సంఘాలకు, లిమిటెడ్ కంపెనీలకు సంబంధించిన లైసెన్సులు బొంబాయిలోని ఎగుమతి, దిగుమతుల జాయింటు చీఫ్ కంట్రోలర్ మంజూరు చేస్తారు.

విశాఖ నుంచి ఎగుమతి అయ్యే సరకుకు లైసెన్సులను మద్రాసులోని ఎగుమతుల జాయింటు కంట్రోలర్ మంజూరు చేస్తారు.

బూజు పట్టిన సజ్జలుతిని ఇద్దరి మరణం

అహమ్మదాబాద్‌లో సంఘటన

అహమ్మదాబాద్, అక్టోబర్ 24

కొత్తగా చేతికి వచ్చిన సజ్జ పంటను మామూలుగా వాడటం ప్రమాదకరమని ప్రభుత్వాధికారులు ఈ జిల్లా ప్రజలకు ఒక హెచ్చరిక చేశారు. ఇటీవల యీ జిల్లాలో సజ్జపైరుకు ఒక విధమైన బూజు చీడపట్టిందనీ, బూజు పట్టిన సజ్జలు అవళంగానే వాడటం ప్రమాదకరమనీ, సజ్జలు బాగా ఉప్పునీటిలో కడిగి మరీ వండుకోవాలని ప్రభుత్వం గ్రామాలలో హెచ్చరిక చేసింది. అహమ్మదాబాద్, శబర్కాంత్ జిల్లాలలో 50 మైళ్ళ పరివృత ప్రదేశంలో యీ చీడ వ్యాధికి సజ్జ పంట గురైందనీ, యీ సజ్జలు తిని ఇద్దరు మరణించినట్లున్ను, పలువురు జబ్బుపడినట్లు ధృవపడనివార్తలందినాయి. ఇతర తాలూకాల నుంచి కూడా యిలాంటి వార్తలు వస్తున్నాయనీ, వంటలకు పట్టే యీ బూజు, చీడ వ్యాధికి యింత వరకు మందు కనిపెట్టడం జరగలేదనీ, అది విషపూరితమైన తెగులు వ్యాధనీ వ్యవసాయ శాఖ వారన్నారు.

ఉప్పునీటిలో చీడ పట్టిన సజ్జలను శుభ్రంగా కడగటం తప్ప యింకో మార్గాంతరం లేదనీ అహమ్మదాబాద్ కలెక్టర్ శ్రీ రమేశ్ చంద్ర దేశాయి అన్నారు.

కాంగ్రెస్ వాదుల గురుతర బాధ్యత

శ్రీమతి ఇందిరా గాంధీ ఉద్బోధ

భాగల్పూర్, అక్టోబర్ 23

నిరుద్యోగము, దారిద్ర్య సమస్యలు పరిష్కరించడంలో ప్రజలు తమపాత్రను నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ యాభై వేలమంది హాజరైన బహిరంగ సభలో ఉద్బోధించారు. మారుమూల నుండే గ్రామాలలో సైతం, ఇంటింటికీ తృతీయ పంచవర్ష ప్రణాళికా సందేశాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు వినిపించాలి. ఆర్థికాభ్యుదయంలేని రాజకీయ స్వాతంత్ర్యంఅర్థరహితమని వారందరూ గ్రహించేట్లు చేయాలన్నారు.

దేశంలో కాంగ్రెస్ అశేష ప్రజాబలం కల్గిన, అద్వితీయ రాజకీయ పక్షమనీ, అందువల్ల కాంగ్రెస్ వాదులు తమ అంతరంగిక విభేదాలను, స్పర్థలను కట్టిపెట్టి, గ్రూపువాదాలు, కులతత్వాలను మూలకు నెట్టివేసి, ప్రజాసేవకు పూనుకోవాలనీ, మార్పు చెందుతున్న ప్రపంచం పరిస్థితులకనుగుణ్యంగా తమ ఈ గురుతర ప్రజాధర్మ నిర్వహణకు పూనుకోవాలనీ శ్రీమతి ఇందిరా గాంధీ ఉద్బోధించారు.

బంకాలో బాలిరాం శర్మ కాలేజీకి ప్రారంభోత్సవంచేస్తూ, కేవలం పరీక్షలు ప్యాసుకావటమే విద్యాలక్ష్యం కారాదనీ, సాంఘిక, ఆర్థిక తారతమ్యాలను తగ్గించి, మానవుని గౌరవ ప్రపత్తులు పెంచటమే విద్యా లక్ష్యం కావాలని శ్రీమతి గాంధీ అన్నారు.

హైద్రాబాద్, అక్టోబర్ 24

అఖిల భారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ సిఫార్సు చేసినట్టయితే హైద్రాబాద్‌లోని రహీమ్ ఫుట్‌బాల్ శిక్షణ పాఠశాలకు ఆర్థిక సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినది.

లండన్‌లో దీపావళి వేడుకలు

పాకిస్తాన్ హైకమిషనర్ కూడా పాల్గొంటారట

లండన్, అక్టోబర్ 24

ఇక్కడ భారతీయులు జరిపే దీపావళి పండుగ వేడుక, వినోదాలలో ఇండియా హైకమిషనర్‌తో పాటు తాను కూడ పాల్గొనేందుకు పాకిస్తాన్ హైకమిషనర్ ఆమోదించారు. ఈ ఉత్సవాలు భారతీయ అధికారుల క్లబ్బు వారు ఏర్పాటు చేస్తున్నారు.

భూకంపం

దర్మశాల, అక్టోబర్ 24

నేటి ఉదయం ఇక్కడ 8-45, 10-30 గంటల మధ్య రెండు సార్లు భూమి కంపించినది. తలుపులు, కిటికీ రెక్కలు గుగగా కొట్టుకున్నాయి. ప్రాణనష్టం లేదు

గ్రామీణ ప్రాంతాలలో ప్రజారాజ్యం

(2వ పేజీ తరువాయి)

నున్న ఏ సంస్థ నైనను, పని నైనను జిల్లా పరిషత్తుకు గాని, పంచాయతీ సమితికి గాని, కొన్ని షరతుల మీద బదిలీ చేయ వచ్చును. అట్లే జిల్లా పరిషత్తు కూడా తన యాజమాన్యము, యాజమాన్యము క్రింద నున్న ఏ సంస్థ నైనను పంచాయతీ సమితికి గాని,పంచాయతీకిగాని, పట్టణ కమిటీకి గాని బదిలీ చేయ వచ్చును.

(సమాప్తము)

మీకు ఉత్తమ సలహాకై
ప్రజల అభిప్రాయము మాత్రమే
కాక, వైద్య ప్రముఖుల
సలహా (సంస్థ)
డాక్టర్ ఎం. కె. పండిత్
ప్రిన్సిపాల్, మెడికల్ కాలేజీ, మొహతెమీం ఉస్మానియా ఆసుపత్రి (పెన్షన్) ఇట్లు వ్రాయుచున్నారు: నేను గత కొలది దినములలో డా॥ లుఖ్మాన్ గారితో కలయుట తటస్థించినది. వారితో నా కంటి పరీక్ష చేయించితిని. ఎందుకన కంటి అద్దముల వలన భాధ చెందుచుంటిని. నా కంటి పరీక్ష చేసినందుకుగాను నాకు తృప్తి కలిగి, ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అగుటలో ఎలాటి సందేహము లేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు చీకటి గది)లో చాలా నేర్పరి. నేను నా మిత్రుల ద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని. నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి ఇచ్చిన అద్దములు ఇప్పుడు వాడుచున్నాను. చాలా నమ్మకమైనవి. నా కండ్ల కొరకు వారు ఇచ్చిన మందు చాలా లాభకరమయినది. వీరి ప్రతి పని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాలా కాలము ప్రజా సేవ జేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక కళ. మరియు డాక్టర్ గారు ఈ కళలో అనుభవము గల ఉపాధ్యాయుడు. సం॥ కె.పండిత్, (ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి.ఎం టి. బి.డి.) కాచిగూడ, స్టేషన్‌రోడ్, హైద్రాబాద్.

ఫ్లూ విజృంభించిలే కంగారుపడకండి
ఫ్లూ లక్షణములు
జ్వరము వచ్చినట్లుండుట • కీళ్ల నొప్పులు • వీపు పెడ కొద్ది నొప్పులు
తల నొప్పి వీరసము • వరముల పోట్లు
తక్షణమే చేయవలసిన పని
▶ 12 'అనాసిన్' బిళ్లలుగల పొదుపైన కుటుంబపైజు వీపా కొనండి.
▶ 2 'అనాసిన్' బిళ్లలను వేడి పానీయముతో సేవించి, వీలైతే విశ్రాంతి తీసుకోండి. మీకు చమట పట్టనారంభించినప్పటికి బాగా కప్పుకోండి.
▶ రెండు రోజులు లేదా మీ ఉష్ణము యథార్థికి వచ్చేవరకూ మూడు గంటల కొకమారు 2 'అనాసిన్' బిళ్లలను సేవించుతూ వుండండి.
▶ ఈ తక్షణ చర్యవల్ల అంటు తీవ్రతను తగ్గించుకొన్న వారగుదురు.
▶ ఫ్లూ లక్షణములు అప్పటికి విడువకుండా వుంటే మీడాక్టర్‌తో సంప్రదించండి.
జ్ఞాపకముంచుకోండి, 'అనాసిన్' చాలా మేలైనది, ఎందుకనగా 'అనాసిన్' లో నాలుగు మందులు ఉన్నవి (క్వినైన్, దీనితో కూడి యున్న ఎసిటల్ సాలిసిలిక్ ఏసిడ్, ఫెనాసిటిన్ మరియు కాఫీన్) 'అనాసిన్' (1) జ్వరమును తగ్గించును (2) తలనొప్పిని జలుబులు ఒళ్ల నొప్పులను నివారించును (3) వరమును శమన పర్చును (4) వీరసమును పోగొట్టును.
ఎల్లప్పుడూ 'అనాసిన్'ను దగ్గరుంచుకోండి
'అనాసిన్' చాలా మేలైనది
ANACIN
HEADACHE, COLDS, FEVER, TOOTHACHE & MUSCULAR PAIN
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
TEL B. 33

భూసారాన్ని బట్టి కమతాల పరిమితి

మద్రాసు రెవెన్యూ మంత్రి వివరణ

మద్రాస్, అక్టోబర్ 24

మద్రాస్ రాష్ట్రాలలో కమతాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి భూసారం ప్రాతిపదికగా నిర్ణయింపబడుతుందనీ, ఆదాయాన్ని పరిగణించడం జరగదనీ మద్రాస్ రెవెన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

కమతాలకు గరిష్ఠ ప్రమాణం మొదలయిన విషయాలకు వర్తించే బిల్లును ఒక దానిని మద్రాస్ ప్రభుత్వం తయారు చేసిందనీ, కాని ప్రభుత్వానికి నూతనంగా అందిన సమాచారం దృష్ట్యా ఈ బిల్లులో కొన్ని మార్పులు చేయబడతాయనీ ఆయన అన్నారు.

నవంబర్ మొదటి వారంలో జరిగే మంత్రి వర్గ ఉప సంఘ సమావేశంలో ఈ విషయాలన్నిటిని చర్చించగలమని ఆయన అన్నారు. ఈ బిల్లు డిసెంబర్ నెలలో శాసన సభలో ప్రతిపాదించగలమని ఆయన అన్నారు ఈ బిల్లు అందరికీ అంగీకార యోగ్యంగానూ, న్యాయం కలిగించేదిగానూ ఉంటుందని ఆయన అన్నారు.

బెర్లిన్‌లో భారతీయ ఇంజనీర్ దీక్ష విరమణ

బెర్లిన్, అక్టోబర్ 24

బెర్లిన్ స్వాతంత్ర్యం కోసం 21 రోజుల నిరసన వ్రతం చేసిన భారతీయ యింజనీర్ శ్రీ తాప్సెస్వరి నాథ్ జట్టి (గొరక్ పూర్) నేటి రాత్రి 7-30 లకు తమ నిరసన వ్రతాన్ని విరమించారు. స్వాతంత్ర్యాన్ని కోల్పోయే కన్నా పస్తుండి చావటానికైనా సిద్ధమే నన్న దీక్షా పత్రం పై యింత వరకు 4200 మంది బెర్లిన్ పౌరులు సంతకం చేసినట్లు శ్రీ జట్టి దీక్షా విరమణ సందర్భంగా జరిగిన సభలో వెల్లడించారు. పశ్చిమ బెర్లిన్ గవర్నింగ్ మేయర్ పౌల్ విల్లీ బ్రాంట్ సాత్విక నిరోధక వుద్యమానికి తమ నైతిక బలం, సానుభూతి కలవని శ్రీ జట్టికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

తన వుద్యమానికి యింకా ఇతోధిక ప్రజా బలం సమకూర్చడానికై కొంత కాలం పాటు పాక్షిక నిరశన దీక్ష అవలంబిస్తామని శ్రీ జట్టి వెల్లడించారు.

హైద్రాబాద్, అక్టోబర్ 25

స్వతంత్ర పార్టీ కార్యకర్తల సమావేశం ఈ నెల 28వ తేదీ సాయంకాలం 6 గంటలకు హిమాయత్ నగర్‌లోని రంగా భవనంలో జరుగు తుంది.

వి. శాంతారాం నిర్మించిన చిత్రం

Hs Rajkamal

నవ్ రంగ్

(టెక్నికలర్)

8వ దిగ్విజయ సంయుక్త వారం!

ప్రభాత్

హైద్రాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

ప్యారడైజ్

సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

స్త్రీలకు ప్రత్యేక స్థలం కలదు.

ఫ్రీ పాసులు చెల్ల నేరవు.

అలంకార్ చిత్ర (ప్ర.) లిమిటెడ్ రిలీజ్

(Nima)

జీవ శాస్త్రం పట్ల ప్రజలలో ఆసక్తి

శ్రీ కబీర్ అభిభాషణ

జబల్పూర్, అక్టోబర్ 25

జీవ శాస్త్రాల పట్ల ప్రజలు ఇతోధిక శ్రద్ధా సక్తులను ప్రదర్శించాలనీ, జీవ శాస్త్ర పరిశోధనలను తీవ్రతరం చెయ్యాలనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడిక్కడ వివరించారు.

శ్రీ కబీర్ నేడిచ్చట కేంద్ర జీవ శాస్త్ర మండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. మానవ జీవితంపై జంతు, వృక్షజాలాలు విపరీతమైన ప్రభావాన్ని కల్గియున్నాయనీ, జీవశాస్త్ర విజ్ఞానం పెంపొందించు కొనడం వల్ల మానవ సంఘం సక్రమంగా పని చేయడానికి దోహదం కలుగుతుందనీ శ్రీ కబీర్ అన్నారు.

జనాభా ఒత్తిడి వల్ల కొన్ని రకాల జంతువుల సంఖ్య క్షీణించిందనీ, జంతువులలో ఒక రకం క్షీణించడం వల్ల మరోరకంపై దాని ప్రభావాలు ప్రసరించడం జరుగుతుందనీ శ్రీ కబీర్ అన్నారు. అందువల్ల జీవశాస్త్ర పరిశోధన మానవజాతి మనుగడకే అవసరమన్న భావం కలుగుతున్నదని ఆయన అన్నారు.

ప్రపంచ విస్తీర్ణంలో భారత దేశపు జనాభా నూటికి 2 పాళ్ళే ఉన్నా, ప్రపంచ జంతుజాలంలో నూటికి 10 పాళ్ళు, వృక్ష జాలంలో నూటికి 30 పాళ్ళు భారత దేశంలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అందువలననే ప్రాచీన కాలం నుంచి జంతువులను గురించి, వృక్షాలను గురించి భారతీయులు పరిశోధనలు సాగించారనీ, బింబిసారుని కాలంలోని జీవకుడనే శాస్త్రజ్ఞుడు ఇటువంటి పరిశోధనలు చేసిన వారిలో ఒకడని శ్రీ కబీర్ వివరించారు. జీవకుడు దేశంలోని వృక్ష సంతతిని గురించి సమగ్ర పరిశీలన చేశాడనీ, భారత దేశంలో ఓషధీ శాస్త్రం క్రీస్తు పుట్టక పూర్వమే ప్రచారంలో ఉండడంవల్ల ఈ విషయాలలో భారత దేశం అనాది కాలం నుంచీ కృషి చేస్తున్నట్లు భావించ వచ్చునీ ఆయన అన్నారు.

ఆధునిక యుగంలో మన దేశంలో జీవ శాస్త్ర పరిశోధనలకు ఏషియాటిక్ సొసైటీ పూనుకున్నదని చెప్పి, ఆ తరువాత ఈ విషయంలో జరిగిన క్రమాభివృద్ధిని ఆయన వివరించారు. వివిధ జీవ శాస్త్ర పరిశోధనా కార్యక్రమాలను గురించి ప్రభుత్వానికి సలహాలు నిచ్చే సంస్థను ఏర్పాటు చెయ్యాలన్న అభిప్రాయం ఉందనీ, అందువల్లనే ఈ మండలిని స్థాపించడం జరిగిందనీ వివరించారు.

ఈ మండలి కార్యక్రమాల వల్ల నూతన విజ్ఞాన విశేషాలు వెల్లడి కాగలవని, ప్రజలకు జీవ శాస్త్రాన్ని సుబోధక శైలిలో భోధించడానికి భారతీయ భాషలలో గ్రంథ ప్రచురణకు ఈ మండలి పూనుకోవాలనీ ఆయన అన్నారు.

సరళా సాగర్ క్రింద అదనపు సాగు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 24

సరళా సాగర్ ప్రాజెక్టు క్రింద ఈ యేడు ఖరీఫ్ పంట కాలంలో 1200 ఎకరాల భూమిని కొత్తగా సాగులోకి తేవాలని జిల్లా ఇరిగేషన్ అభివృద్ధి బోర్డు వారు తీర్మానించారు. సరళా సాగర్ ప్రాజెక్టు క్రింద ప్రత్యేక సిబ్బంది నియామకం విషయంకూడ బోర్డు వారు చర్చించారు.

ఇరాన్‌లో ఆగాఖాన్

టెహరాన్, అక్టోబర్ 24

ఇస్మాయిలీ తెగకు చెందిన ముస్లిం పీఠాధిపతి శ్రీ ఆగాఖాన్ ఇరాన్ రాజు ఆహ్వానంపై 10 రోజులపాటు ఇరాన్ దేశంలో పర్యటించడానికి గాను ఈ ఉదయం యిక్కడకు వచ్చారు.

ఆల్జీరియా విప్లవ వాదులపై దాడి

పారిస్, అక్టోబర్ 24

ఆల్జీరియన్ జాతీయ తిరుగుబాటుదారుల సంఘానికీ, ఆ సంఘం తాలూకు న్యాయ పాలక ఉపసంఘానికీ చెందిన 23 మంది ఆల్జీరియన్ నాయకులను గత వారం రోజులలో వారి స్థావరాలపై దాడి చేసి పోలీసులు అరెస్టు చేశారు. న్యాయ పాలక సంఘంవారు క్రమ శిక్షణ నిర్వహణకు బాధ్యత వహించడమే గాక, కేసులు విచారించి జరిమానాలు, ఉరి శిక్షలు కూడా విధిస్తుంటారట. ఈ న్యాయ పాలకుల తీర్పులన్నీ పారిస్‌లో వున్న ఉత్తర ఆఫ్రికన్ హోటల్ గదులలోనించి వెలువడగా, వాటిని ఆల్జీరియాలోని ఆ పార్టీవారు అమలు జరుపుతుంటారట.

ఆల్జీరియన్ విప్లవకారుల భావి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పత్రాలను, దాదాపు 1.5 లక్షల నిధులను, బాంబులు, 24 ఆటోమాటిక్ పిస్టల్సు, ఒక రైఫిల్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

కలకత్తా రేవు కార్మికుల సమ్మె

కలకత్తా, అక్టోబర్ 24

కలకత్తా రేవు కార్మికులలో ఒక వర్గం సమ్మె చేసిన ఫలితంగా నాలుగు గంటల సేపు పనిపాట్లు స్తంభించాయి.

సమ్మె చేసిన కార్మికుల సంఖ్య 5 వేలకు పైగా ఉన్నది.

అఖిల భారత రేవు కార్మికుల సంఘానికి, అధికార్లకు ఇదివరలో జరిగిన ఒప్పందాన్ని అమలుజరిపినందుకు నిరసనగా పై సమ్మె చేశారు.

సహకార సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణం

హైద్రాబాద్, అక్టోబర్ 24

తాండూరు కోఆపరేటివ్ సిమెంటు ఫ్యాక్టరీ అనే పేరుతో ఒక సహకార సంస్థ రిజిష్టరయింది. ఈ సంస్థకు ఆమోదం పొందిన షేరు ధనం 75 వేలు, పెట్టుబడి 25 లక్షలు. ఈ సంస్థ రిజిష్టర్డు కార్యాలయం నారాయణగూడాలోని 'ప్రేమబాపరా'లో వుంది.

రేడియంట్ పఠనాలయం

హైద్రాబాద్, అక్టోబర్ 25

నారాయణగూడాలోని రేడియంట్ రీడింగురూం పాలక వర్గానికి శ్రీ ఏ సుందర రామారావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శ్రీయుతులు కె. రఘువీర్ ఉపాధ్యక్షులు, యం. సి. కె. నాయుడు కార్యదర్శి, టి. కె. రామకృష్ణ సంయుక్త కార్యదర్శి, వేదమూర్తి కోశాధికారిగను, మరి ఆర్గురు కార్యనిర్వాహకులుగను ఎన్నికయ్యారు.

ధాన్యం లారీ తలక్రిందులై ముగ్గురు మరణం

షోలాపూర్, అక్టోబర్ 25

బొంబాయి-హైద్రాబాద్ జాతీయ రహదారి పై ఇక్కడకు 19 మైళ్ళ దూరంలో ధాన్యం తీసుకొని పోతున్న ఒక లారీ మైలు రాయిని ఢీకొని తలక్రిందు లైంది. నిన్న సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తక్షణమే మరణించారు. మరో 18 మందికి గాయాలు తగిలాయి. గాయాలు తగిలిన వారు ఆస్పత్రిలో చేర్చబడ్డారనీ, వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదంగా ఉందనీ తెలుస్తున్నది. లారీ డ్రైవర్ మాత్రం గాయాలుతగలకుండా తప్పించు కున్నాడు.

ఆంధ్రప్రదేశ్ ఈత పోటీలు

హైద్రాబాద్, అక్టోబర్ 25

ఈ నెల 28 వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ ఈత పోటీల 12 వ వార్షిక సమావేశాలకు ఆర్థిక మంత్రి, ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి అధ్యక్షులు అయిన శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ పోటీల తరువాత బొంబాయిలో జరిగే అఖిల భారత ఈత పోటీలకు ఆంధ్ర జట్టును నిర్ణయించడం జరుగుతుంది.

ప్రభుత్వ విధానాలపై శ్రీ రంగా విమర

పాటియాలా, అక్టోబర్ 25

ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ అంతర్జాతీయ విధానాలు ఉపద్రవకర పరిణామాలకు దారితీసేవిగా ఉన్నాయని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్యరంగా నేడిక్కడ అన్నారు.

స్వతంత్ర పార్టీ పంజాబు శాఖకు అధ్యక్షోపన్యాసం ఇస్తూ ప్రభుత్వ విధానాలు విజ్ఞాతా పూర్వకంగా లేవని ఆయన విమర్శించారు. లోటు బడ్జెటు విధానాన్ని ఆధారంగా చేసుకొని భారీ ఎత్తున కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదనీ, ఈ పద్ధతే మరి కొంతకాలం కొనసాగితే ఇప్పటికి అధిక పన్నుల భారానికి గురైన ప్రజలు కాని, మనకు అప్పులిచ్చే విదేశీయులు కాని దేశాన్ని రక్షించలేరని ఆయన అన్నారు

సరిహద్దుల రక్షణ

ఈశాన్య ప్రాంతాల రక్షణ విషయంలో భారత ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శించిందనీ, చైనా దురాక్రమణలను గురించిన సమాచారం వెల్లడించకుండా దాచిపెట్టిందనీ ఆయన విమర్శించారు. రోజులు గడచిన కొద్దీ పరిస్థితి విషమిస్తున్నదనీ, మన విదేశాల వ్యవహారాలను కూడా నిర్వహిస్తున్న రక్షణ మంత్రి మనకు కనీసం నైతిక సహాయాన్నైనా చేయాలని ఆతురతగా ఉన్న దేశాలను నిశితంగా విమర్శిస్తున్నారని అన్నారు.

టిబెట్ విషయంలో ప్రభుత్వం తప్పుడు విధానాన్ని అనుసరించిందనీ, ఐక్యరాజ్యసమితిలో టిబెట్ సమస్యపై జరిగిన చర్చలో భారత ప్రతినిధులు అవలంబించిన వైఖరి మన పలుకుబడిని తగ్గించిందనీ అయిన అన్నారు.

పదివేల కోట్ల వ్యయంతో తృతీయ ప్రణాళికా రచనకు పూనుకోవడం బాగానే ఉందనీ, కాని దానిని ఆచరణలో పెట్టడం కష్టసాధ్యమనీ ఆయన అన్నారు. ప్రపంచానికి ఇంత బ్రహ్మాండమైన ప్రణాళికను ప్రదర్శించడం బాగానే ఉందనీ, కాని దీనికి కావలసిన ధనాన్ని సమకూర్చుకొనడం కష్టసాధ్యమనీ ఆయన అన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలకు తమ పార్టీ వ్యతిరేకమనీ, ప్రణాళికల నిర్వహణకు ప్రజలు స్వయంగాచేసే కృషి మీదనే ఆధారపడాలనీ, వారి కృషిని ప్రోత్సహించడానికి తగిన రీతిలో ధనసహాయాన్నీ, సలహాలను ఇవ్వాలనీ, ఆ విధంగా చేస్తే ద్రవ్యోల్బణ ప్రమాదం ఉండదనీ తమ పార్టీ భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

వ్యక్తి స్వామ్యరంగంపై ప్రభుత్వపు అజమాయిషీ ఉండాలన్న నెపంతో ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు విపరీత ప్రాధాన్యం ఇవ్వడాన్ని ఆయన విమర్శించారు. మన ప్రణాళికా నిర్మాతలకు ప్రభుత్వ యాజమాన్యం మీద, కంట్రోళ్ళమీదా, ప్రభుత్వ సారథ్యం మీద అధికంగా మోజుకలిగినట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు. ఈ విధానం వల్ల ప్రైవేటు రంగాలలో ఉత్సాహం, ఆ సక్తి క్షీణిస్తున్నాయని ఆయనఅన్నారు. ఈవైఖరివల్లజాతీయాభివృద్ధి కుంటు పడుతుందని ఆయన విమర్శించారు. ప్రజల స్వాతంత్ర్యానికి భంగం కలిగి, జాతీయ జీవితంలో స్తబ్దత ఏర్పడడానికి ఈ విధానం దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సూచించిన భూ సంస్కరణ విధానాలు వ్యవసాయరంగపు ఆర్థిక సౌష్ఠవానికి హానికరంగా ఉన్నాయనీ, అభివృద్ధి నిరోధకంగా ఉన్నాయనీ ఆయన విమర్శించారు. నేవా సహకారసంఘాల విషయాలను ప్రస్తావించి ఇవి ప్రభుత్వకంట్రోలును వ్యవసాయరంగంలో విస్తృతం చేయడానికి ఉద్దేశించబడ్డాయనీ, రైతు ఆర్థిక స్వేచ్ఛను వమ్ము చెయ్యడానికి ఇవి ఉద్దేశించబడ్డాయనీ ఆయన విమర్శించారు. స్వతంత్ర పార్టీ రైతుల స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి పూనుకొంటుందని ఆయన అన్నారు.

సహకార వ్యవసాయం విషయంలో ప్రభుత్వం నిర్బంధ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ రంగా విమర్శించారు.

స్వతంత్ర పార్టీ విధానాలను అనుసరిస్తే దేశానికి విపత్తు తప్పదని ప్రధాని నెహ్రూ ప్రజలను అనేక సార్లు హెచ్చరించారనీ, కాని మూడవ ప్రణాళికా కాలంలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశానికి విపత్తు కలగడం తథ్యమని తాము భావిస్తున్నామనీ శ్రీ రంగా అన్నారు. ఆహార సమస్య, పంచదార సమస్య, దుర్వినియోగాన్ని ప్రభుత్వ శాఖలలో అరికట్టడం, మొదలైన అనేక రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. 12 సంవత్సరాలు పరిపాలించిన తర్వాత కూడా ఉక్కు కర్మాగారాల వల్ల నష్టాన్ని భరించాల్సి వస్తున్నదనీ, దుర్గాపూర్ కర్మాగారం పునాదులు దిగిపోతున్నాయనీ తెలుసుకుంటే దేశానికి ఎవరి వల్ల విపత్తు సంభవిస్తున్నదో గ్రహించుకోవచ్చని ఆయన అన్నారు. అందు వల్ల ప్రధాని నెహ్రూ తమను విమర్శించడంకంటే, ఆకాలంలో క్రికెట్ ఆడుకోడం మంచిదని అన్నారు.

204 వేల టన్నుల ఉక్కు పరికరాల దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

1959వ సంవత్సరంలో మొత్తం 204 వేల టన్నుల ఉక్కు దూలాలు, చక్రాలు, ఇతర ఉక్కు పరికరాలు దిగుమతి చేయబడుతున్నాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది. వీనికయ్యే ఖర్చును రూపాయలలో చెల్లిస్తారు. వివిధ దిగుమతి పథకాల క్రింద అమెరికా, జపాన్, ఇంగ్లండు, రష్యా, పోలండు మొదలగు దేశాలనుంచి ఈ దిగుమతులు జరుగుతున్నాయి.

టోలిచౌక్ హరిజన వసతి పాఠశాల

హైద్రాబాద్, అక్టోబర్ 25

నగరపాలక సంఘాధ్యక్షులు శ్రీ రోషన్ అలీఖాన్, శాసన సభ్యురాలు శ్రీమతి సుమిత్రాదేవిగారలు టోలిచౌక్‌లోని హరిజన వసతి పాఠశాలను సందర్శించారు. పాఠశాల కార్యదర్శి వీరిని ఆహ్వానించి పుష్పమాలలు సమర్పించారు. ఈ ప్రాంతంలో ఉదయపు పాఠశాల ఏర్పాటుకు కృషిచేయగలమని శ్రీ రోషన్ అలీ వాగ్దానం చేశారు. పాఠశాల తరపున శ్రీ రోషన్ అలీ కి ఒక వినతి పత్రం కూడా సమర్పించబడింది.

ఆఫ్రికాలో భారతీయుల ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25

దక్షిణాఫ్రికాలోని నేటాలు కు చెందిన 30 మంది ఉపాధ్యాయులు భారత దేశాన్ని సందర్శించడానికి వస్తున్నారు. వీరిలో 12 మంది ఉపాధ్యాయినులు కూడా ఉన్నారు. భారత దేశం నుంచి భారతీయులు ఆఫ్రికాకు వలస వెళ్ళడం ప్రారంభించి 100 సంవత్సరాలు అయిన సందర్భంలో యీ యాత్ర ఏర్పాటు చేయబడింది. వీరు ఈ నెల 26 న బొంబాయి చేరి, ఢిల్లీ, సూరత్, బరోడా, అహమ్మదాబాద్, ఉదయపూర్, జయపూర్, శ్రీనగర్, చండీఘడ్, ముస్సోరీ, నైనిటాల్, ఆగ్రా, వారణాసి, పాట్నా, కాలానగర్, మద్రాస్, ట్రివేండ్రం, ఉదకమండలం, బెంగుళూర్, వార్ధా నగరాలను సందర్శిస్తారు.

తుకేర్ గ్రామ్ అప్పగింత

శ్రీ ఛటర్జీ సంతృప్తి

ఖాట్మండు, అక్టోబర్ 25

తుకేర్ గ్రామ్‌ను భారత దేశానికి తిరిగి అప్పగించడానికి పాకిస్తాన్ అంగీకరించినందుకు అఖిల భారత పౌర హక్కుల సమితి సభ్యుడు శ్రీ యన్. సి. ఛటర్జీ నేడిక్కడ సంతృప్తిని ప్రకటించారు.

శ్రీ ఛటర్జీ నేపాల్‌లో కొద్దిరోజుల పాటు పర్యటించడానికి ఇక్కడకు వచ్చారు. తుకేర్ గ్రామ్‌ను భారత దేశానికి అప్పగించాలని ఒడంబడిక కుదిరినందున కోచార్ ప్రజలకూ, కరీంగంజ్ సమావేశ కర్తలకూ సంతృప్తి కలగ గలదని ఆయన అన్నారు.

తుకేర్ గ్రామ్‌ను వదలుకోవడానికి అస్సాం మాజీ గవర్నర్ శ్రీ ఫజ్లాలీ అవమానంగా భావించి చాలా బాధపడ్డారనీ, ఆయన జీవించి ఉంటే ఈ ఒడంబడిక కుదిరినందుకు చాలా సంతోషించేవారని శ్రీ ఛటర్జీ అన్నారు.

భారత సోషలిస్ట్ పార్టీ రజతోత్సవం

యుగోస్లావియా మంత్రి పాల్గొన గలరట

బల్గేరియా, అక్టోబర్ 24

యుగోస్లావియా మంత్రి పావనోవిక్ వచ్చే నెలలో ఇండియా వస్తున్నారు. బొంబాయిలో జరిగే సోషలిస్టు పార్టీ రజతోత్సవాలలో యుగోస్లావ్ ప్రతినిధిగా పాల్గొనేందుకు ఆయన వస్తున్నారు. ఆసియా దేశాల సోషలిస్టు ఉద్యమాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవాలని యుగోస్లావియా వాంఛిస్తోంది.

యుగోస్లావియాలో ఆర్థిక విషయాలలో నిధిగా పేరొందిన శ్రీ పావనోవిక్ ఇండియాలో సాంఘికార్థికాభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి, ప్రభుత్వాధికారులతోను, ప్రధాని నెహ్రూతోను సమాలోచనలు జరుపుతారు. యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో దగ్గర నుంచి శ్రీ నెహ్రూకు ఒక ప్రత్యేక సందేశాన్ని ఆయన తన వెంట తీసుకు వస్తారట.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

పంచాయతీ సమితులకు ఎన్నికలు

కాంగ్రెస్ విజయాలు

హైద్రాబాద్, అక్టోబర్ 25

పంచాయతీ సమితికి కోఆప్ట్ చేయబడ వలసిన 6 మంది సభ్యులను ఎన్నుకొనడానికి బేస్తవారపుపేట బ్లాక్ పంచాయతీ సమితి సమావేశం ఈ నెల 22 వ తేదీని జరిగింది. మార్కాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ హయత్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ఎటువంటి దుస్సంఘటనలు జరగకుండా ఉండటానికి మార్కాపురం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ చక్కని బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా చేశారు.

పార్లమెంట్ సభ్యుడు శ్రీ సి. బాలిరెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ పార్టీ, మాజీ మంత్రి, శాసన సభ్యులు శ్రీ కె. ఓబులరెడ్డి నాయకత్వాన స్వతంత్రపార్టీ ఈఎన్నిక విషయంలోతీవ్రప్రయత్నాలు చేశాయి. స్వతంత్ర పార్టీకి కమ్యూనిస్టుల మద్దతు కూడా ఉంది.

సమితిలో ఏ పార్టీకి ఎంత బలం ఉందో ఖచ్చితంగా అంచనా వేయడం చివరి వరకూ సాధ్యం కాలేదు. ఎన్నికలకు ఒక రోజు ముందుకు తనకు 13 మంది సభ్యులున్నారని కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ప్రత్యర్థి వర్గంలో 12 మంది సభ్యులున్నారు. కోఆప్ట్‌చేయబడడానికి తన సభ్యులను కాంగ్రెస్ పార్టీ 21 వ తేదీనే నిర్ణయించింది. పోటీలో ఆరు స్థానాలను కాంగ్రెసే గెలుచుకుంది.

ఈ ఎన్నికలలో విజయం సాధించినందుకు కాంగ్రెస్ వాదులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అభినందించారు. హైద్రాబాద్ వెడుతూ శ్రీ రంగారెడ్డి ఆసమయానికి అక్కడకు వచ్చారు

గిద్దలూరు

హైద్రాబాద్, అక్టోబర్ 24

గిద్దలూర్ పంచాయతీ సమితి గ్రామాలలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ బోర్డు అధ్యక్షుల సమావేశం గత బుధవారంనాడు నంద్యాల సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ గోవిందప్ప అధ్యక్షతను గిద్దలూరులో జరిగింది. పంచాయతీ సమితికి 6 మంది సభ్యులను కోఆప్ట్ చేసుకోడానికి ఈ సమావేశం ఏర్పాటయింది. సమితిలోని 20 మంది కాంగ్రెస్ సభ్యులు ఇంతకు పూర్వం శాసనమండలి సభ్యుడు శ్రీ పాండురంగారెడ్డి అధ్యక్షతను సమావేశమై కాంగ్రెస్ తరపున 6 మందిసభ్యులను ఎన్నుకున్నారు. అధికార సమావేశంలో ఈ క్రిందివారు సమితికి కోఆప్ట్ చేసుకోబడ్డారు. కాంగ్రెస్ సభ్యులు శ్రీమతి సూరారాములమ్మ, శ్రీయుతులు బెల్లం లక్ష్మీనరసయ్య, యమ్. గురవయ్య, శ్రీమతి రప్పిలి జానమ్మ, శ్రీయుతులు పి. వి. నారాయణరెడ్డి, పోచా సుబ్బారెడ్డిగారలు ఏకగ్రీవంగా సమితి సభ్యులుగా కోఆప్ట్ చేసుకోబడ్డారు.

కొమరోలు

గిద్దలూరు తాలుకా కొమరోలు బ్లాక్ పంచాయతీ సమితి గ్రామాలలోని పంచాయతీ బోర్డుల అధ్యక్షులు బ్లాక్ సమితికి సభ్యులను కోఆప్ట్ చేసుకోడానికి నంద్యాల సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ గోవిందప్ప అధ్యక్షతను ఈ నెల 22 వ తేదీని కొమరోలులో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈ క్రిందివారు బ్లాక్ సమితి సభ్యులుగా కోఆప్ట్ చేసుకోబడ్డారు. శ్రీ యుతులు రామానుజులు, ఆర్ చెంచయ్య, యం. భాస్కరరెడ్డి, యస్. దస్తగిరి సాహెబ్, శ్రీమతులు జి. జయలక్ష్మి దేవమ్మ, యన్. వెంకమ్మ.

గుజరాత్ ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం

అహమ్మదాబాద్, అక్టోబర్ 24

కొత్తగా ఏర్పడిన గుజరాత్ ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం సమావేశం వచ్చే నవంబర్ 5 వ తేదీన సమావేశమౌతుంది.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సమావేశంలో పాల్గొంటారు

ఆంధ్రజనత

చందా వివరాలు

సంవత్సరం	రూ. 27.00
ఆరు నెలలు	రూ. 14.00
మూడు నెలలు	రూ. 7.00

మూడు నెలలకు తక్కువ చందా స్వీకరించ బడదు

వి. పి. పి. పద్ధతి లేదు

వివరాలకు:

మేనేజర్

"ఆంధ్రజనత"

గాంధీభవన్, హైదరాబాద్.

తక్కావీరుణాలపై వాయిదా

బోధ్ తాలూకా రైతుల విజ్ఞప్తి

ఆదిలాబాద్, అక్టోబర్ 25

తక్కావీ రుణాల వసూలు తాత్కాలికంగా ఈ యేటికి వాయిదా వేయాలని వివిధ గ్రామాలనుంచి వచ్చినవెయ్యిమంది రైతులు బోధ్ తహసీలు ఆఫీసు యెదుట ప్రదర్శనం జరిపారు. తాలూకాలో వరదలవల్ల నష్టపడుతున్న రైతులవద్ద నుంచి తక్కావీ రుణాలు, వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్ను వసూళ్ళు ప్రాంభించారట దానికి నిరసనగా ఈ ప్రదర్శనం జరిగింది.

నేడే చూడండి! నేడే చూడండి!!

వివాహితలు, అవివాహితలు చూసి తీరవలసిన చిత్రం....

హృదయాన్ని గూర్చి తెల్పునది.

సుధాకర్ ఫిలిమ్స్ వారి

వచ్చిన కోడలు నచ్చింది



ఎన్. టి. రామారావు, జమున, రేలంగి, కన్నాంబ

సి.యస్.ఆర్., రాజనాల, సూర్యకాంతం, బాల, రీటా, వర్మ.

దర్శకత్వం: యోగానంద్ | మాటలు, పాటలు: ఆత్రేయ | సంగీతం: సుసర్ల

సాగర్ హైదరాబాద్ | మినర్వా సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మోహన్ పూర్ణాథియేటర్ తర్వాత చిత్రం: మూన్లైట్

హైదరాబాద్ వైజాగ్ వరంగల్

(Trupix)

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

నేడే చూడండి!

శ్రీ వెంకటరమణా ఫిల్మ్స్ వారి

బాలనాగమ్మ

★ NG: అంజలి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, రేలంగి, N.T.రామారావు, S.V.రంగారావు

దర్శకత్వం: వేదాంతంరాఘవయ్య, సంగీతము: T.V.రాజు, రచన: సముద్రాల (Jr)

శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

దీపక్ మహల్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటల సమయాలు: 6-00, 9-30

(Nima)

4 వ దిగ్విజయ సంయుక్త వారం!

అడుగడుగునా ఎంతో ఆనందాన్ని ఇచ్చే అందమైన ఒక యువజంట గాథ....

ఫిల్మాలయా వారి

దిల్ దేకె దేఖో

ఆశాపరేఖ్ (కొత్తనట), షమ్మీకపూర్

నిర్మాత ఎస్. ముఖర్జీ | దర్శకత్వం నజీర్ హుస్సేన్ | సంగీతం కుమారి ఉషా ఖన్నా

ప్యాలెస్ - హైదరాబాద్ రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-45

అజంతా - సికిందరాబాద్ రోజూ 2 ఆటలు: 6-30, 9-45

మేనేజిమెంటువారు ముందుగా కార్యక్రమాన్ని నిర్ణయించుకొనుటచే 30-10-59 నుంచి ఈ చిత్రం అజంతా టాకీస్‌లో ప్రదర్శించబడదు.

31-10-59 నుంచి మనోహర్ టాకీస్‌లో ప్రదర్శించ బడును.

(Trupix) - చిత్రాకళా పిక్చర్స్ రిలీజ్ -